నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
సోమవారం | ఆగస్టు 12. 2024 | www.navatelangana.com

నూతన షాపును అభిమన్యు రెడ్డి ప్రారంభం

నవతెలంగాణ- బాలానగర్



రాజాపూర్ మండల పరిధిలోని దోండ్లపల్లి మాజీ ఎంపీటీసీ అభిమన్యు రెడ్డి జడ్చర్ల మండల కేంద్రంలో కొత్త బస్టాండ్ సమీపంలో పూజ కొత్త షాపును ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు ప్రోత్సాహం కల్పించేందుకు వ్యాపారంలో యువత ముందుకు రావాలని ఆయన యువతను కోరారు. ఆయన వెంట పలువురు వ్యాపార సంస్థ యూత్ సభ్యులు ,అభిమన్యు రెడ్డి యువసేన సభ్యులు కుర్ర అత్తిరం ఉన్నారు.

ప్రముఖ కవి ఎంఎన్. విజయకుమార్‌కు డాక్టరేట్

నవతెలంగాణ-మహబూబ్‌నగర్



జిల్లాకు చెందిన ప్రముఖ రచయిత, సంపాదకులు ద్విభాషా (తెలుగు, హిందీ:) కవికి న్యూఢిల్లీ ఫరీదాబాద్ మ్యాజిక్, ఆర్ట్ యూనివర్సిటీ వారు డాక్టరేట్ తో సత్కరించారు. శనివారం నిర్వహించిన కార్యక్రమంలో విజయ కుమార్ కు డాక్టరేట్ శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ సీపీ యాదవ్, అంతర్జాతీయ ప్రఖ్యాత మెజీషియన్ డాక్టర్ రాజ్ కుమార్ , మేవార్ యూనివర్సిటీ డైరెక్టర్ ఎస్.కె రోహిల్లా ,, ప్రముఖ ప్రఖ్యాత మెజీషియన్ పిఎస్ జెన్ తదితరులు పాల్గొన్నారు. విజయ్ కుమార్ మాట్లాడుతూ హిందీ భాషాభివృద్ధికి, హిందీ సాహిత్య రంగానికి చేసిన కృషికి తనకు గౌరవ డాక్టర్ తో సత్కరించడం సంతోషంగా ఉందన్నారు.

పల్లెలపై పట్టింపేది..?

- వీధులలో పారిశుద్ధ్య లోపం
- వెలుగని వీధిలైట్లు
- రాత్రి వేళలో విషపురుగులు
- పడకేసిన పారిశుధ్యం పనులు
- పట్టించుకోని ప్రత్యేక అధికారులు





నవతెలంగాణ-ఉప్పునుంతల

పల్లెల్లో ప్రత్యేక అధికారుల పాలన పడకేసింది. ఒక్కో అధికారికి మూడు, నాలుగు పంచాయతీల బాధ్యతలను అప్పగించడం, వారు గ్రామాల వైపు కన్నెత్తి కూడా చూడని నిర్లక్ష్యం పట్ల పంచాయతీల పాలన అస్తవ్యస్తంగా మారిపోయింది. పారిశుద్ధ్యం పై పర్యవేక్షణ కొరవడడంతో ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారు. ఉప్పునుంతల మండలంలోని 27 గ్రామపంచాయతీలు ఉండగా ప్రత్యేక అధికారులు నామమాత్రంగానే పల్లెల ముఖం చూడడం లేదు. దీంతో పంచాయతీలో పర్యవేక్షణ కొరవడింది.దీన్ని ఫలితంగా స్థానిక పంచాయతీ కార్యదర్శులపైనే మొత్తం భారం పడుతున్నది. ఇప్పుడున్న పంచాయతీల ఖాతాల్లో ఒక పైసా కూడా లేకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు తలలు పట్టుకుంటున్నారు.గ్రామపంచాయతీ కార్మికులకు సకాలంలో జీతాలు అందక నిరసన బాట పట్టడం ఒకపక్క అయితే.. మరోపక్క చెత్త తరలించేందుకు ట్రాక్టర్లలో డిజిల్ పోయేలేక మరోపక్క శానిటేషన్ పిచ్చి కారి చేయక పైనుండి



అధికారుల ఒత్తిడితో కార్యదర్శులు జీవితం వర్ణనాతీతంగా తయారయింది. రాష్ట్రవ్యాప్తంగా ఈనెల ఆగస్టు 5 నుంచి ఐదు రోజులపాటు జరిగే స్వచ్ఛదనం-పచ్చదనం.అనే కార్యక్ర మం ఆర్భాటంగా ప్రారంభించిన నిధుల లేక గ్రామాల్లో తూతూ మంత్రంగా నిర్వహించారని ఐదు రోజులు మమ అనిపించి మురిపించారని ప్రజల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. రెండు నెలలుగా వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల రోజులు గడుస్తున్న నాటికి కొన్ని గ్రామాలలో బ్లీచింగ్ పౌడర్,దోమల నివారణ కొరకు ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదు.గత ప్రభుత్వంలో పది రోజుల ప్రణాళికలో భాగంగా చేపట్టిన పనులకు ప్రభుత్వం ముందు జాగ్రత్తగా నిధులు విడుదల చేసి పది రోజుల ప్రణాళిక చేపట్టిందని ప్రతిపక్ష నాయకులు విన్నవిస్తున్నారు. ప్రతి గ్రామానికి ఒకరిని స్పెషల్ ఆఫీసర్ గా నియమించగా పంచాయతీ సెక్రెటరీలు కొనసాగుతుండగా వారికి ఏమాత్రం సంబంధం లేనట్టుగా కొన్ని గ్రామాలలో అక్కడక్కడ రాజకీయ పార్టీ నాయకులు పంచాయతీ సెక్రటరీలకు గ్రామపంచాయతీ వర్కర్లకు ఇష్టానుసారంగా ఆదేశాలు ఇవ్వడం అన్ని తానై ప్రవర్తించడం ఏమిటని గ్రామాలల్లో ప్రజలు చర్చించుకుంటున్నారు. గ్రామాలలో సీసీ రోడ్లు సైడ్ చెత్తాచెదారం పేరుకుపోయి రోడ్డు మధ్యలోకి పిచ్చి మొక్కలు వేపుగా పెరిగాయి. వర్షాకాలం అయినందున గ్రామాలలో అక్కడక్కడ ప్రధాన కూడలిలో నీళ్లు మల్లుకొని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని గ్రామాలల్లో గ్రామ నడిబొడ్డున పెంటలు వేయడం మురుగునీళ్లు మల్లుకోవడం దోమల బెడదగా మారి గ్రామాల నివాసాల ప్రజలు ప్రతి గ్రామానికి నిధులు విడుదల చేయాలని గ్రామస్తులు తెలిపారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమని ప్రభుత్వం 10 నుంచి 15 రోజుల పాటు పొడగించి గ్రామాలను శుభ్రంగా ఉంచాలన్నారు. ప్రజలు డెంగీ, మలేరియా, వంటి రోగాలబారిన పడకుండా చర్య తీసుకోవాలని అధికారులను కోరారు. పూర్తి బాధ్యత తీసుకొని ముఖ్యంగా పల్లెల్లో, తండాల్లో పరిశుభ్రత పనుల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయా గ్రామస్తులు కోరారు.

కొన్ని గ్రామ కార్యాలయలో బ్లీచింగ్ పౌడర్ ఊసే లేదు. శానిటేషన్ చేసేదేలా, పడకేసిన పారిశుధ్యం పనులు వీధిలైట్లు లేక అంధకారంలో గ్రామాలున్నాయి. అయ్యవారిపల్లి, లతీపూర్, గువ్వలోనిపల్లి, పెద్దాపూర్ గ్రామాల్లో వీధులలో పారిశుద్ధ్య లోపం, రాయిచెడ్‌లో వెలుగని వీధిలైట్లు, రాత్రి వేళలో విషపురుగులు సంచరిస్తున్నాయి .జర పట్టించుకోండని గ్రామప్రజలు అంటున్నారు. స్వచ్ఛ దనం-పచ్చదనం కార్యక్రమానికి బిల్లులు తర్వాత ఇస్తామంటున్న పై అధికారులు, చెప్పుకోలేక అష్ట కష్టాలు పడుతున్నారు. తూ..తూ.. మంత్రంగా స్వచ్ఛదనం- పచ్చ దనం కార్యక్రమం నిర్వహిస్తారన్నారు.గ్రామంలో చెత్త చెదారం పేరుకుపోతున్నదని తెలిపారు.

నిధులు లేక పడకేసిన పారిశుధ్యం



వర్షాకాలం సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే కాలంలో గ్రామాలల్లో పారిశుద్ధ్యం పనులు రోజురోజుకు కుంటూ పడి గ్రామాలు అంధ కారంలో దర్శన మిస్తున్నాయి. గ్రామ పంచా యతీ కార్యాలయాల్లో నిధులు లేక స్వచ్ఛతను- పచ్చదనం కార్యక్ర మం నామ మాత్రంగానే కొనసాగి ంచారు. కనీసం కొన్ని గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్ లేక శానిటేషన్ చెయ్యకపోవడం పట్ల అస్తవ్యస్తంగా మారింది.

కొత్త రవీందర్ రావు
బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు

అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలలో విద్యార్థుల ఘనవిజయం



నవతెలంగాణ మహబూబ్‌నగర్

హైదరాబాద్ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ ఓపెన్ ఇన్విటేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్ పోటీలలో కింగ్స్ చాటాఖాన్ కరెట్టే విద్యార్థులు ఘనవిజయం సాధించినట్లు మాస్టర్ జాంగిర్ భాషా ఖాద్రి తెలిపారు.ఆదివారం జరిగిన ఈ పోటీలలో నేపాల్, భూటాన్, శ్రీలంక దేశాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి కింగ్ షఉటోకాన్ కరాటేలో ఇండియా ఫౌండర్ సీనియర్ కరాటే మాస్టర్ జహంగీర్ పాషా ఖాద్రితో శిక్షణ పొందుతున్న సోఫియాన్ అలీ ,సాబీర్ భాష ,మరియా బేగం లకు బంగారు పథకాలు సాధించారన్నారు. అమన్ అలీ, ఉమేరా బేగం లకు వెండి పథకాలు సాధించినట్టు కింగ్ ఫోటో కం కరాటే అకాడమీ ఫౌండర్ జహంగీర్ భాషా ఖాద్రీ తెలిపారు.అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు నేపాల్ గ్రాండ్ మాస్టర్ సురేంద్ర శ్రేష్ట , భూటాన్ గ్రాండ్ మాస్టర్ రాకేష్ కుమార్ , కరాటే అకాడమీ ఫౌండర్ జహంగీర్ భాషా ఖాద్రి, మాస్టర్ కేశవ్ గౌడ్, సత్య శంకర్, అమర్ సింగ్,అస్లాం సిద్ధికి, కన్నన్ గౌడ్ ,గోపన్న తదితరులు పాల్గొన్నారు.

కరాటేతో దేహదారుడ్యం పెంపు

- జీకే మాస్టర్ షోటోకాన్ చీఫ్ జి.కృష్ణయ్య
- ఉత్సాహంగా కరాటే బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు



నవతెలంగాణ- మహబూబ్‌నగర్

కరాటే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల శారీరక దేహధారుఢ్యంతో పాటు మానసికంగా ఎదగవచ్చని జీకే మాస్టర్ షోటో కాన్ కరాటే డూ ఇండియా ఫౌండర్ చీఫ్ జి.కృష్ణయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల ఆవరణలో జీకే షోటోకాన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, సీనియర్ మాస్టర్ శివ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జి.కృష్ణయ్య మాట్లాడుతూ ప్రస్తుతం కరాటే మార్షల్ ఆర్ట్స్ కు ఎంతో ప్రాధాన్యత ఏర్పడిందన్నారు. స్వీయ రక్షణ కోసం కరాటే నేర్చుకోవాలని అన్నారు.గత కొన్నేళ్ల నుంచి తమ షోటోకాన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కరాటే శిక్షణ అందజేస్తున్నట్లు తెలిపారు. కరాటే మాస్టర్ శివ కుమార్ మాట్లాడుతూ ఈ బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలో దీక్షిత, సాకేత్ , వినోద్, హర్షిత ప్రియ, సాయి సుశాంత్ డబుల్ ప్రమోషన్ పొందగా ఇతర విద్యార్థులు వివిధ బెల్ట్‌లు సాధించినట్లు తెలిపారు, కార్యక్రమంలో కరాటే మాస్టర్లు దామోదర్, పవన్ కుమార్, కళ్యాణ్, రిశ్విత్, పర్ష పాల్గొన్నారు.

మహిళా విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

- కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు



నవతెలంగాణ-మిడ్జిల్

మహిళా విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు అన్నారు. మండలంలోని వల్లపురావుపల్లి గ్రామానికి చెందిన జంగం శైలజ ఈనెల 15న ఢిల్లీలో జరుగుతున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఎంపికైన సందర్భంగా గ్రామస్తులు విద్యార్థి శైలజను ఘనంగా సాల్వ పూలమాలతో సన్మానించారు.ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ, గణతంత్రదినోత్సవ వేడుకలో గ్రామానికి చెందిన శైలజ ఎంపిక కావడంతో గ్రామానికి వల్లభురావుపల్లి గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకు రావడానికి తీసుకురావాలని తెలిపారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు కిడారంగలతో పాటు అన్ని రంగాలలో రాణించాలని సూచించారు. మారుమూల గ్రామానికి చెందిన శైలజ ఢిల్లీ స్థాయికి ఎంపిక కావడం గర్వ కారణమన్నారు. గ్రామానికి ఎంతో పేరు ప్రతిష్టలు వస్తాయని తెలిపారు. విద్యార్థి చదువుతో పాటు క్రీడారంగాలకు గ్రామస్తులు పూర్తి మద్దతు ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్, సాయి రెడ్డి, శివయ్య, శ్రీను, నరసింహ, ఆంజనేయులు, తిరుపతయ్య, లక్ష్మయ్య, కృష్ణయ్య, తిరుపతి ,తదితరులు పాల్గొన్నారు.

పలు వివాహ వేడుకలో యువనేత అభిమన్యు రెడ్డి హాజరు

నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండల కేంద్రంలో జీకే ప్యాలెస్ ఫంక్షన్‌హాల్ లో ఈద్గాన్ పల్లి గ్రామానికి చెందిన దారమోని శ్రీనివాస్ యాదవ్ వివాహ వేడుకలో బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి హాజరైయ్యారు. అనంతరం షాద్‌నగర్ భాస్కర గార్డెన్స్ లో బోడగుట్ట తండాకి చెందిన అంగోత్ గోపాల్ నాయక్ కుమారుడు ఉదయ్ కుమార్ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు.ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ,గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్మిక, రైతు హక్కులను కాపాడుకుందాం

- ఆల్ ట్రేడ్‌యూనియన్స్,రైతు వ్యవసాయ, కార్మిక సంఘాల పిలుపు



నవతెలంగాణ- మహబూబ్‌నగర్

దేశ స్వతంత్ర పోరాటంలో కీలక మలుపు తిరిగిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్మిక రైతు హక్కుల కాపాడుకుందామని ఆల్ కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం ఆయా సంఘాల ఆధ్వర్యంలో అడ్డా మీటింగులు నిర్వహించారు.ఎల్లమ్మ గుడి దగ్గరలోని జెడ్పి కమాన్ దగ్గర జరిగిన మీటింగ్లో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్లు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం సామాన్యులకు మాటల్లో, సంపన్నులకు కార్పొరేట్లకు మూటలు వడ్డించే విధంగా మోడీ ప్రభుత్వం కేంద్రంలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందన్నారు. అత్యంత కీలకమైన వ్యవసాయం, పారిశ్రామిక రంగానికి ఈ బడ్జెట్ లో ప్రాధాన్యత ఇవ్వలేదని, అన్ని రంగాల్లో కార్పొరేట్లకే పెద్దపీట వేసిందన్నారు.ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలను ప్రైవేటీకరించకుండా పటిష్ట పరిచే చర్యలు నిర్దిష్టంగా ప్రకటించలేదని. ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటీకరణల్లో భాగంగానే సింగరేణి 61 బ్లాక్ లను ప్రైవేటు సంస్థలు కట్టబెట్టే ప్రక్రియను చేపట్టిందని. అందులో భాగంగానే తెలంగాణలో ప్రతిష్టాత్మకమైన సింగరేణి శ్రావణపల్లి బ్లాకును(మంచిర్యాల వేలం వేయడానికి సిద్ధపడిందని తెలిపారు.కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి లాభం చేకూర్చే ఏ చర్య తీసుకోకుండా ,మోడీ ప్రభుత్వం మరోసారి మోసం చేసిందని.స్కీం వర్కర్స్ ను కార్మికులుగా గుర్తించలేదని, అసంఘటిత రంగకార్మికుల సంక్షేమం పట్టించుకోలేదన్నారు. రైతులకు కనీస మద్దతు ధర గ్యారెంటీ ఇవ్వలేదని, సుదీర్ఘ రైతు పోరాట ఫలితంగా రద్దు చేసిన రైతు చట్టాలను హామీ మేరకు నిర్దిష్ట చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. గ్రామీణ ఉపాధి హామీని బలోపేతం చేసే రకంగా చర్యలు చేపట్టలేదని, అనేక త్యాగాలు, రక్త తరుపనతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌గా మారుస్తూ పార్లమెంట్లో చట్టం చేసిందన్నారు.వేతనాలకోడు చట్టంతో కనీస వేతనాలు నిర్ణయించే మౌలిక విధానానికి తూట్లు పొడిచిందన్నారు. పార్శామిక సంబంధాల కోడ్ చట్టంతో సమ్మె హక్కును కాలరా స్తుందన్నారు. ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్లతో పిఎఫ్, ఈఎస్ఐ, వెల్ఫేర్ బోర్డ్‌లపై గొడ్డలి వేటు వేస్తుందన్నారు. తిరిగి 12 గంటల పని విధానం అమల్లోకి తెస్తుందని. కాంట్రాక్టు లేబర్ విధానం అన్ని రంగాల్లో మరింత పెరిగి దోపిడికి హద్దే లేకుండా ఉందని. సుమారు 40 కోట్ల మంది అసంఘటితరంగా కార్మికులకు ఈ లేబర్ కోడ్లతో బానిసత్వంలోకి నెడుతుందని. ప్రభుత్వ స్కీముల్లో కోటి మంది స్కీం వర్కర్లకు ఉద్యోగ భద్రత, కనీస వేతనానికి నోచుకోవడం లేదని, ఇండియన్ లేబర్ కాంగ్రెస్(ఐఎల్ సి) కార్మిక సంక్షేమం కోసం గతంలో చేసిన తీర్మానాలన్నీ చిత్తు కాగితాలకే పరిమి తమైనాయని, వారు విమర్శించారు. కార్మిక, రైతు, వ్యతిరేక కేంద్ర బడ్జెట్ను సవరించాలని. దేశంలో అత్యధిక ధనవంతులకు కార్పొరేట్ వర్గాలకు ఆదాయ సంపదపై టాక్స్ పెంచి విద్యా ఆరోగ్యం వ్యవసాయ రంగాల కేటాయించాలని. నాలుగు లేబర్ కోడ్లను విద్యుత్ సవరణ బిల్లును 2002 రద్దు చేయాలని, 73 షెడ్యూల్ పరిశ్రమల సవరణలను సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని కోరారు. బొగ్గు బ్లాకులు వేలం వేయడాన్ని నిలుపుదల చేయాలని, సింగరేణికే నేరుగా గనులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. కార్మికులకు 26,000 కనీస వేతనం అమలు పరచాలని. ప్రతి ఒక్కరికి పిఎఫ్, ఈఎస్ఐ ,గ్రాటిటీ పెన్షన్ ఇవ్వాలన్నారు. రోజుకు ఉపాధి కూలీలకు 600 కూలి ఇవ్వాలని, ఇన్కమ్ టాక్స్ పరిధిలో లేని అసంతరంగా కార్మికులకు 7500 నెలకు జీవన భృతిగా చెల్లించాలని. ఈపీఎఫ్ పెన్షన్ దారులకు కనీస పెన్షన్ తొమ్మిది వేలకు తగ్గకుండా చెల్లించాలని డిమాండ్ చేశారు.ఆహార వస్తువులు నిత్యవసర వస్తువులపై జీఎస్టీతో పెట్రోల్, డీజిల్, కిరోసిన్, వంటగ్యా పై కేంద్ర ఎక్సైజ్ సుఖాన్ని గణనీయంగా తగ్గించాలన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తరింప చేయాలని 14 ముఖ్యమైన నిత్యవసర వస్తువులు చేరిచి దాని పరిధిలోకి విస్తరించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి బి చంద్రకాంత్, టౌన్ కన్వీనర్ రాజ్ కుమార్, జాంగిర్ భవనిర్మాణ కార్మికులు పాల్గొన్నారు

కరాటే పోటీలలో సత్తా చాటిన మాస్టర్ కేశవ్ కరాటే విద్యార్థులు

నవతెలంగాణ- జడ్చర్ల



అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలలో సత్తా చాటిన మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ విద్యార్థులు ఈనెల 11వ తేదీన హైదరాబాద్ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం లో నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ పోటీలలో ఇండియా,నేపాల్, భూటాన్, శ్రీలంక దేశాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ పోటీలలో లింగంపేట్ గ్రామానికి చెందిన మాస్టర్ కేశవ్ షఉటోకాన్ కరాటే అకాడమీ మాస్టర్ శ్రీనివాస చారి తో శిక్షణ పొందుతున్న కటాస్ విభాగంలో అక్షర గోల్డ్ మెడల్ , మధుప్రియ వెండి పతకం, ప్రణవి,హర్షిత, కృష్ణ లకు కాంస్య పతకాలు అంతర్జాతీయ కరాటే పోటీలలో సాధించినట్టు అకాడమీ ఫౌండర్ కేశవ్ గౌడ్ తెలిపారు. అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు నేపాల్ గ్రాండ్ మాస్టర్ సురేంద్ర శ్రేష్ట , భూటాన్ గ్రాండ్ మాస్టర్ రాకేష్ కుమార్ , కరాటే అకాడమీ ఫౌండర్ కేశవ్ గౌడ్ , జహంగీర్ పాషా ఖాద్రి ,కోచ్ శ్రీనివాస చారి ,సత్య శంకర్, అమర్ సింగ్,కన్నన్ గౌడ్, రవికుమార్, మాస్టర్ అశోక్ ,మల్లేష్ గౌడ్ పాల్గొన్నారు.

ఎస్టీ హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తా

- జిల్లా ఉపాధ్యక్షులు నరేష్ నాయక్

నవ తెలంగాణ- మిడ్జిల్



ఎస్సీల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తానని ఎస్టి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నరేష్ నాయక్ అన్నారు.భారతీయ జనతా పార్టీ ఎస్టీ మోర్చా మహబూబ్‌నగర్ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికకు సహకరించిన భారతీయ జనతా పార్టీ మహబూబ్ నగర్ జిల్లా పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ కు, మరియు గిరిజన మోర్చా అధ్యక్షులు గోవిందు నాయక్కి, జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.నాయొక్క కష్టానికి పార్టీకి చేసిన సేవలను గుర్తించి నన్ను నమ్మి భారతీయ జనతా పార్టీ పాలమూరు జిల్లా గిరిజన మోర్చా వైస్ ప్రెసిడెంట్ గా నియమించినందుకు మరొక్కసారి జిల్లా పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

కాషాయకరణకు వ్యతిరేకంగా పోరాటాలు

- నేటి నుండి నుండి 31 వరకు ఏఐఎస్ఎఫ్ వారోత్సవాలు

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

శాస్త్రీయ విద్యా విధానం విద్యారంగంలో కాషాయకరణకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించడమే ఏఐఎస్ఎఫ్ లక్ష్యమని ఆ సంఘం జిల్లా కార్యదర్శి సి.రాజు అన్నారు. ఆదివారం సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాస్త్రీయ విద్య విధానం అమలు, విద్యా కాషాయకరణ కు వ్యతిరేకంగా పోరాడుతుందని, మరో పోరాటానికి విద్యార్థులు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆగస్టు 12 నుండి ఏఐఎస్ఎఫ్ 89వ వార్షికోత్సవాలను గల్లీనుంచి ఢిల్లీ వరకు విద్యాసంస్థల వద్ద ఏఐఎస్ఎఫ్ అరుణ పతాకాలను ఎగుంవేయాలని ఆయన విద్యార్థులకు పిలుపునిచ్చారు. స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమ వారసత్వంతో, కార్పొరేట్ విద్య వ్యవస్థ పాలకుల అనాలోచిత సంస్కరణపై మరో పోరాటానికి విద్యార్థులు సిద్ధం కావాలని ఆయన కోరారు. స్వాతంత్రం మా జన్మ హక్కు అంటూ స్వాతంత్రం కోసం జరిగిన సంగ్రామంలో ఉద్యమించిన మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు 1936 ఆగస్టు 12 ఉత్తరప్రదేశ్ లక్నో నగరంలో ఏర్పాటు కాబడి నేటికీ 88సంవత్సరాలు పూర్తి చేసుకుని 89వ వసంతాలు అడిగిపెట్టి సుదీర్ఘ ఉద్యమ చరిత్ర కలిగిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు. మెకాలే విద్యా విధానం మాకొద్దంటూ విద్య రంగంలో సంస్కరణ కోసం పోరాడి కొఠారి కమిషన్ సిఫారసుల అమలు చేయాలని పోరాటం చేసిన ఘనమైన చరిత్ర ఏఐఎస్ఎఫ్‌దే అన్నారు. ధరలు అనుగుణంగా మేస్చార్జీలు స్కాలర్‌షిప్ పెంపు కోసం అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులకు, అశ్లీల సాహిత్యానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించిందన్నారు. స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో తెలంగాణ పోరాట వారసత్వాన్ని పునికి పుచ్చుకొని పోరాడాలన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఏఐఎస్ఎఫ్ పోరాటం చారిత్రాత్మకమైనది అన్నారు.కార్పొరేట్ విద్యా సంస్థలకు ఊడిగం చేస్తూ జాతీయ నూతన విద్యా విధానం పేరుతో విద్యా విధానాన్ని ధ్వంసం చేసే కుట్రలను తిప్పికొడతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ ,పాలమూరు యూనివర్సిటీ అధ్యక్షుడు పవన్ ,జిల్లా ఉపాధ్యక్షుడు శేఖర్ ,జిల్లా నాయకులు రాజేష్, మధు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ సంఘం జిల్లా కార్యదర్శి సి.రాజు

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ



నవతెలంగాణ -ఆత్మకూర్

ఆత్మకూరు మండల పరిధిలోని వివిధ గ్రా మాలకు చెందిన వారికి మంజూరైన సీఎం సహా యనిధి చెక్కులను ఆదివారం ఎమ్మెల్యే వాకిటీ శ్రీహరి మక్తల్ పట్టణంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆత్మకూ రు పట్టణ, మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన వడ్డే శివకు రూ.60 వేలు, ఎం.రాజు రూ.42వేలు, ఎం.రఘు 21వేలు, జ్యోతి 7,500, ప్రభావతికి రూ.52 వేల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆత్మకూరు మండల అధ్యక్షుడు పరమేష్, పట్టణ అధ్యక్షుడు నలగొండ శ్రీని వాసులు ,నాయకులు రఫీ, రాఘవేందర్ గౌడ్ , షబ్బీర్, రాజశేఖర్, ఖాజా, ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీ జ్యోతి యాత్రను జయప్రదం చేయండి



నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో సోమవా రం నిర్వహించనున్న రాజీవ్‌గాంధీ జ్యో తి యాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలుపు ని చ్చారు. పట్టణంలోని రోడ్డు భవనాల అతిథి గృహంలో ఆదివారం ఏర్పాటు చే సిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే వాకటి శ్రీహరి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జ్యోతి యాత్ర, బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈర్యాలీలో యూత్ కాంగ్రెస్ నాయ కులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నియోజకవర్గ యువజన సంఘం అధ్యక్షుడు తులసిరాజు, కాంగ్రెస్ నాయకులు రహమతుల్లా, వంశీ, అశోక్, దేవరపల్లి సతీష్, రఘుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- జిల్లాకు క్యాన్సర్ స్క్రీనింగ్స్, హైవేలో ట్రామా కేంద్రాల ఏర్పాటు
- ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దామోదర రాజనర్సింహా
- మదానపురం మార్కెట్ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం
- కొన్నూరులో పాఠశాల,హెల్త్ సెంటర్, విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభం
- హాజరైన మంత్రి, దేవరకద్ర, వనపర్తి ఎమ్మెల్యేలు


మదనాపురం మార్కెట్ పాలకవర్గ సభ్యులను సన్మానిస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహా

నవతెలంగాణ - మదనాపురం

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇన్‌చార్జి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, దామోదర రాజనరసింహ అన్నారు. ఆదివా రం వనపర్తి రోడ్ మదనాపూర్ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి దామోదర రాజనర్సింహా, దేవరకద్ర, వనపర్తి ఎమ్మె ల్యేలు జీ. మధుసూదన్‌రెడ్డి, తూడి మేఘారెడ్డి ముఖ్య అతి థి గా హాజరయ్యారు. చైర్మన్‌గా పల్లే పాగు ప్రశాంత్ రెడ్డి, వైస్ చైర్మన్‌గా కే.తిరుపతిరెడ్డితో పాటు కమిటీ సభ్యుల చేత జిల్లా మార్కె టింగ్ శాఖ అధికారి స్వరన్ సింగ్ ప్రమాణ స్వీకారం చేయిం చారు. ఈ సందర్భంగా మంత్రి నూతన పాలకవర్గ సభ్యులను అభినందించి సన్మానించారు. అనంత రం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా విద్య, వైద్యం, సంక్షేమం, ఆర్థిక సాధి కారత సాధించేలా ప్రజల అభివృద్ధికి శ్రీకారం చుడు తుందన్నారు. ప్రతి జిల్లాకు క్యాన్సర్ స్క్రీనింగ్ సెంటర్ ఏర్పాటుతో పాటు హైవేలో అక్కడక్కడ ట్రామా సెంటర్లు అందు బాటులోకి తెస్తామన్నారు. దేవరకద్రలో వంద పడకల ఆసు పత్రికి రూ.35 కోట్లు కేటాయించి మెరుగైన వైద్య సదుపా యాలు కల్పిస్తామన్నారు. కోత్తకోటకు 50 పడకల ఆసుపత్రి ని మంజూరు చేస్తా మని వెల్లడించారు. ప్రస్తుతం ప్రభు త్వ ఆసుపత్రుల్లో 34రకాల టెస్టు లను చేసి పేదలకు ఆర్థికంగా సహాయ పడుతుందన్నారు. కాంగ్రెస్ మాట ఇచ్చిందంటే అమలు అయ్యేంత వరకు విశ్రమించదన్నారు. అందుకు ఆరు గ్యారెంటీలు నిదర్శనమ న్నారు. దేశ చరిత్రలో ఎక్కడా లేనిది తెలంగాణలో రెండు లక్షల రుణమాఫీని చేసి రైతాంగ శ్రేయస్సుకు పాటు పడుతుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎంతో అద్భుతంగా ఉందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీకి కార్య కర్తలే పట్టు గొమ్మలని అలాంటి బలాన్ని విస్మరిస్తే నాయకుడికి మనుగడ లేకుండా పోతుంద న్నారు. ఎమ్మెల్యేలు జి.మధుసూదన్‌రెడ్డి, తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రిగా ఉన్న నిరంజన్ రెడ్డి ఏ మార్కెట్ యార్డ్ అభివృద్ధి చేయలేదన్నారు. జలాల విషయంలో మాట్లాడిన ఆయన నేడు రైతుల కళ్లల్లో ఆనందం కనబడు తుంటే మాజీ మంత్రి కళ్లల్లో కారం పోసుకున్నట్లు మాట్లా డుతున్నారని ఎద్దేవా చేశారు.

అనంతరం మండలంలోని కొన్నూరులో రూ. 2.18 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కేవీ సబ్ స్టేషన్, రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన ఆరోగ్య సబ్ సెంటర్, రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ పంచాయతీ భ వనంతో పాటు కార్పొరేట్ స్థాయిలో నిర్మించిన ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాల భవనాన్ని మంత్రి ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి ప్రారంభించారు. కొన్నూరు ఉన్నత, ప్రాథమిక పాఠశాలను దాదాపు రూ.1.5 కోట్ల వ్యయంతో అన్ని మౌలిక సదుపా యాలతో కార్పొరేట్ స్థాయిలో నిర్మించారు. మన ఊరు మనబడి కార్యక్రమం కింద ఉన్నత పాఠశాలలకు రూ.54. 34లక్షలు, ప్రాథమిక పాఠశాలకు రూ.8.77 లక్షలు మంజూ రు కాగా మిగిలిన మొత్తాన్ని పారిశ్రామిక వేత్త శరత్‌రెడ్డి విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తో పాటు ప్రాథమిక పాఠశాల, రెండు అంగన్వాడీ కేంద్రాలు ఒకే చోట నిర్వహించే విధంగా సకల వసతులతో నిర్మించడం వల్ల ఇక్కడ సరస్వతీ నిలయంగా మారందన్నారు. అనంతరం విద్యార్థులతో ము చ్చటించారు.

పాఠశాల నిర్మాణానికి విరాళం అందజేసిన శరత్‌రెడ్డి, కొండారెడ్డిలను ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అభినందిం చారు. కార్యక్రమంలో కలెక్టర్ ఆదర్శ్ సురభి, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు వంశీచంద్‌రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ చైర్మ న్ ప్రీతం, డీసీసీ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్, ఆర్డీవో పద్మా వతి, డీఈఓ గోవిందరాజులు, పంచాయతీ రాజ్ కార్యని ర్వహణ అధికారి మల్లయ్య, తహసీల్దార్ అబ్రహం లింకన్, మార్కెట్ సెక్రెటరీ సరోజ, ఎస్సై శేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గజ్జల నాగన్న, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


కొన్నూరులో పాఠశాలను ప్రారంభిస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహా, ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

సమస్యలను పరిష్కరించండి

- ఎమ్మెల్యేకు ఐద్వా నాయకుల వినతి


ఎమ్మెల్యే మేఘారెడ్డికి వినతి పత్రమిస్తున్న ఐద్వా నాయకులు

నవతెలంగాణ- వనపర్తి

జిల్లా కేంద్రంలోని భగత్‌సింగ్‌నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ ఆదివారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి ఎ.లక్ష్మి మాట్లాడుతూ భగత్‌సింగ్ నగర్ కాలనీలో సీసీ రోడ్లు అసంపూర్తిగా ఉన్నాయని, డ్రైనేజీలు లేక కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రధానంగా క్యాంప్ కార్యాలయం ఇండ్ల మధ్య నున్న ఖాళీ స్థలంలో చెట్లపొదలు పెరగడంతో పాటు పాడుబడ్డ ఇండ్ల ల్లోంచి విషసర్పాలు సంచరిస్తున్నాయని కాలనీవాసులు భయాందోళనలో ఉన్నారన్నారు. ఈ విషయాన్ని గతంలో కౌన్సిలర్‌కు కూడా విన్న వించామ న్నారు. ఇండ్ల మధ్య వర్షం నీరు చేరి ఇండ్లకు ఎర్తింగ్ వస్తోందన్నారు. కాల నీల్లోని అంతర్గత రోడ్లకు సైడ్ కాల్వల నిర్మాణం చేపట్టాలని, కాలనీలో నెలకొ న్న సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో అధ్య క్షురాలు గద్వాల సాయిలీల, ఉపాధ్యక్షులు ఉమా, భగత్‌సింగ్‌నగర్ కాలనీ వాసులు, బాలకిష్టమ్మ ప్రసన్న, యాదమ్మ, శివమ్మ, సువర్ణ, రేణుక, చంద్ర మ్మ, అలివేల, కాంతమ్మ, మౌనిక, సుదర్శన్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయండి

- ఎమ్మెల్యే తూడి మెఘారెడ్డి
- రోడ్డు పనుల పరిశీలన


రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

నవతెలంగాణ- పెబ్బేరు

రోడ్డు పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఎమ్మెల్యే తూడి మెఘారెడ్డి అన్నారు. ఆదివారం పెబ్బేరు పట్టణంలోని అంబేద్కర్ నగర్ కాలనీ సమీపం లో జరుగుతున్న వనపర్తి రహదారి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు వాహన దారులకు ఇబ్బందులు కలగకుండా బీటీ రోడ్డు నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలన్నారు. అంబేద్కర్ నగర్ సమీపంలో ఉన్న పెట్రోల్ పంపు నుండి పీజేపీ కెనాల్ వరకు బీటీ రోడ్డు పూర్తి చేసి, కెనాల్ నుండి సుభాష్ చౌరస్తా వరకు కాంక్రీట్ మిక్సింగ్ చేయాలని ఆదేశించారు. రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తిఅయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు.

హీరో షోరూం సందర్శన

పెబ్బేరులో ఏర్పాటు చేసిన గాయత్రి హీరో షోరూం భవనం ప్రారం భో త్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే మెఘా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాకులు ప్రవీణ్ కుమార్ ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షోరూం వద్ద ద్విచక్ర వాహనదారులకు పోలీసులచే రోడ్డు నిబంధనలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించా రు. కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్‌సాగర్, నాయకులు సురేందర్ గౌడ్, రంజిత్ కుమార్, రాములు, షకీల్ తదితరులు పాల్గొన్నారు.



హీరో బైక్ షోరూంను సందర్శించిన ఎమ్మెల్యే

ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని నందివర్ధమానపురం గ్రామానికి చెందిన ఉద్యోగులు ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగరిత్యా వివిధ గ్రామాలు, పట్టణాల్లో స్థిరపడ్డ వారు గ్రామానికి చేరు కొని చిన్ననాటి పాఠశాలలో తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువుల సమక్షం లో ఈ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా గురువులను ఘ నంగా సన్మానించారు. అనతరం కార్యక్రమ నిర్వాహకులు సూరంపల్లి సుధాకర్ (అసిస్టెంట్ ప్రొఫెసర్) మాట్లాడుతూ ఎక్కడెక్కడో ఉద్యోగాల పేరు తో కన్న ఊరును విద్య నేర్పిన బడిని వదిలిపెట్టి ప్రభుత్వ ఉద్యోగస్తులుగా స్థిరపడిన చిన్ననాటి మిత్రులమంతా కలిసి తమ యొక్క కష్టసుఖాలను తెలుసుకొని గురువుల సమక్షంలో ఆత్మీయ సమ్మేళనం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. చిన్ననాటి పాఠశాల, గురువులను మిత్రులను స్నేహితులను మరిచిపోకుండా గుర్తుపెట్టుకుని తమ యొక్క పాఠశాలకు ఏదో ఒక రూపంలో సహకారాన్ని అందిస్తూ మానవ సమాజంలో మానవత్వ విలువలతో గుణాత్మకంగా ముందుకు సాగే విధంగా దేశానికి దేశ రక్షణకు రక్షణగా ఉండే విధంగా సమాజంలో జీవించాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో వేముల సురేష్, నిరంజన్, చంద్రయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భరించలేక పోతున్నాం..

- ఇండ్ల మధ్య పేరుకుపోయిన మురుగు, చెత్తా, చెదారం
- గ్రామంలో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమం నిర్వహించినా..
- దళితవాడవైపు కన్నెత్తి చూడని అధికారులు
- దుర్వాసన, దోమల బెడదతో కాలనీవాసుల ఇబ్బందులు
- రోగాల బారిన పడుతున్నామని ఆందోళన


మడుగులా నిలిచిన మురుగునీరు..

ఇండ్ల మధ్య చేరిన మురుగు నీరు, చెత్తా చెదారంతో వెదజల్లుతున్న దుర్వాసన, దోమల బెడదను భరించలేక పోతున్నామని పాన్‌గల్ మండలం వెంగళాయపల్లి దళితవాడ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


ఇండ్ల మధ్య పెరిగిన పిచ్చిమొక్కలు

నవతెలంగాణ- పానగల్

మండలంలోని వెంగళాయపల్లి వార్డుల్లో ఎక్కడ చూసినా మురుగునీరు చెత్తా చెదారం పేరుకు పోయినా ఎవరూపట్టించు కోవడం లేదని దళితవాడ ప్రజలు ఆరోపి స్తున్నారు. గ్రామంలో ఇటీవల ఐదు రోజులపాటు అధి కారులు స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం నిర్వహించా రు. ఈ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్, ప్రత్యేక అధికారి అక స్మకంగా తనిఖీ చేశారే గానీ మా కాలనీకి మాత్రం ఒక్క అధికారి కూడా రాలేదని దళిత వాడకు చెందిన గోపాల్, రమేష్, స్వామి వాపోయారు. వార్డు దుస్థితిపై ఎన్నోసార్లు గ్రామానికి వచ్చిన అధికారులకు విన్నవించినా పట్టిం చుకో వడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దళిత వార్డులో డ్రైనేజీలు లేక పోవడంతో ఇండ్లలోని నీరంతా ఇండ్ల మధ్య చేరుతుందని మురుగు కాలువలు నిర్మించాలని అధికారులు కోరినా నిధులు లేవని చేతులు దులుపు కొంటున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో నైనా గ్రామ పంచాయతీ సిబ్బందితో శుభ్రం చేయిస్తారను కుంటే సం బంధిత అధికారులు ఇటువైపు కన్నెత్తి కూడా చూడ లేదన్నారు. సంవత్సరాలుగా మురుగు నీరు, చెత్తా చెదా రంతో సహవాసం చేయాల్సి వస్తోందని, దుర్వాసన, దోమలు అధికమై రోగాల భారిన పడుతున్నామని కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ కాలనీని గత పాలకులు పట్టించుకోలేదని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పట్టించుకోవడం లేదంటున్నారు. ఇప్పట్టికైనా కలెక్టర్ స్పందించి వార్డులో నిలిచిపోయిన మురుగు నీటిని, చెత్తా చెదారాన్ని తొలగించి మా ఆరోగ్యాన్ని కాపాడాలని వారు కోరుతున్నారు.


చెత్తను చూపుతున్న కాలనీ యువకులు

నిధులు లేక..



గ్రామంలో పారిశుధ్యంపై ఎంపీడీవో గోవిందరావును వివర ణ కోరగా గ్రామ పంచాయతీలో నిధులు లేక పోవడంతో డ్రైనేజీలు నిర్మిచలేదు. దీంతో మురుగు, వర్షం నీరు కాలనీలో నిలుస్తున్నది వస్తావమేనన్నారు. గ్రామపంచాయతీలో నిధులు లేక పోవ డంతో పరిశుధ్య కార్మికులకు జీతాలు ఇచ్చే పరిస్థితికూడా లేదన్నారు. విషయం ఉన్నా తాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం.

- గోవిందరావు, ఎంపీడీవో


కుక్కల నుంచి కాపాడండి



నవతెలంగాణ-తిమ్మాజిపేట

మండల కేంద్రంలో గత కొన్నాళ్లుగా కుక్కల బెడదతో గ్రామ ప్రజలు ఇబ్బంది తీవ్ర పడుతున్నారని వెంటనే చర్యలు తీసుకొని వాటి బాధనుండి కాపాడాలని గ్రామానికి చెందిన యువకులు తాసీల్దార్ జెకే మోహన్‌కు వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా వారు స్థానికంగా కుక్కల వలన ఎదుర్కొంటున్న ఇబ్బందులను తహసీల్దార్ దృష్టికి తీసుకువెళ్లారు. ఇంటి ఆవరణలో చిన్న పిల్లలు ఆడుకుంటుండగా, పాఠశాలకు పిల్లలు వెళుతున్న సమయంలో అదే విధంగా బస్టాండ్ నుంచి వస్తున్న సమయంలో ప్రజలను కుక్కలు వెంబడిస్తూ కరు స్తున్నాయని వివరించారు. గతంలో తిమ్మాజిపేటలో కోతుల బెడద ఉండేదని అది తప్పించుకొని హాయిగా ఉందామనుకున్నా సమయంలో మళ్లీ కుక్కల బెడద మొదలైందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే అవసరమైన చర్యలు తీసుకొని కుక్కల బెడద నుండి కాపాడాలని విన్నవించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో దానం కిరణ్ ఎమ్.రవి, సుదీర్, ఏ.రమేష్, జి పర్ష, నరేష్, అవేజ్ ఖాద్రి, వినోద్, వెంకటయ్య శేఖర్ విజయ్, రాము తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం



నవ తెలంగాణ- వెల్దండ

వెల్దండ మండలం ఉమ్మడి చెదు రు పల్లి గ్రామపంచాయతీ రావి చెట్టు భావి తండాకు చెందిన రాత్లావత్ కిరణ్ రోడ్డు ప్రమాదంలో , బొల్లిగుట్ట తాండాకు చెందిన వడ్త్యావత్ జీవుల గుండె పోటుతో మృతి చెందారు. మృతుల కుటుంబాలను మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్ పరా మర్శించి ఓదార్చారు. అనంతరం కిరణ్ కుటుంబానికి రూ.10వేల ఆర్థిక బాధిత కుటుంబ సభ్యులకు రూ. 5వేల ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే బొల్లిగుట్ట తండాకు చెందిన దేవేందర్ అనారోగ్యంతో ఇబ్బంది పడుతు విశ్రాంతి తీసుకుంటున్నాడు. దేవేందర్ పరామర్శించి ఆరోగ్య పరి స్థితిని తెలుసుకున్నారు. ఈ కార్యక్ర మంలో చల్లా మధుసూదన్ రెడ్డి, పోలే అశోక్, దన్ సింగ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
సోమవారం | ఆగస్టు 12, 2024 | www.navatelangana.com

మానవాళి విముక్తికి మార్క్సిజమే మార్గం

- సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పి అబ్దుల్లా ఖాన్



నవ తెలంగాణ- కందనూలు

మానవాళి విముక్తికి మార్క్సిజమే మార్గమని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పి అబ్దుల్లా ఖాన్ అన్నారు. ఆదివారం సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుల స్టడీ సర్కిల్ జిల్లా పార్టీ ఆఫీసులో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్క్సిజం శాస్త్రీయ దృక్పథంతో ఉంటుందని వర్గ పోరాటాలకు దిక్సూచి అని అన్నారు. ప్రపంచ ఆర్థికమాంధ్యాల పరిష్కారం మార్క్సిజం ద్వారానే జరుగుతుందన్నారు. మతోన్మాదం ద్వారా ప్రజల మధ్య కార్మికుల మధ్య కర్షకుల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం పాలకవర్గం చేస్తున్నదని ఆరోపించారు. కులం, మతం ప్రాంతం లేని సమాజం మార్క్సిజం కోరుకుంటుందన్నారు. మానవాళి విముక్తికి మార్క్సిజమే మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు కార్యదర్శివర్గ సభ్యులు బి.ఆంజనేయులు సి ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు నరసింహ, మల్లేష్ ,ఈశ్వర్, శివ వర్మ ,దశరథం, అశోక్ ,కాశన్న ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వయనాడ్ బాధితులకు విరాళాల సేకరణ



నవతెలంగాణ- కోడేరు

మండల పరిధిలోని రాజాపూర్ గ్రామంలో కేరళ వయనాడ్‌లోని వరద బాధితుల సహాయార్థం రైతు సంఘం ఆధ్వర్యంలో నిధి సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులు, జిల్లా కమిటీ సభ్యులు ఎండి మాలిక్, మిద్దె కార్తీక్ పాల్గొన్నారు.

హెల్త్ క్యాంపు విజయవంతం

నవతెలంగాణ కందనూలు



నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఆదివారం అవిస్ హాస్పిటల్ హైదరాబాద్ వారి సహకారంతొ వెరికోస్ మెయిన్స్ (ఉబ్బినా సిరాలు) సమస్యలతో బాధ పడుతున్న వారికీ అవగాహనా,ఉచిత పరీక్షలు, మందులు 350 మంది పేషంట్స్ తొ హెల్త్ క్యాంపు విజయవంతం అయ్యిందని రీజియన్ చైర్మన్ లయన్ తెప్ప శ్రీను అన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ రాధా కృష్ణ పాల్గొని మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ వారు చెప్పట్టే హెల్త్ క్యాంపలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.అలాగే మారు మూర గ్రామాలలో లయన్స్ క్లబ్ వారు చేసే అనేక సేవకార్యక్రమం లను వినియోగించు కొవలని అన్నారు. కార్యక్రమంలో అవిస్ ఆస్పత్రి డాక్టర్ గణేష్ రుద్రెష్ , సిబ్బంది జగదీశ్, కృప, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ రాధ, ట్రెస్సార్ నాగరాణి, డిస్ట్రిక్ట్ చైర్మన్ రాజవర్ధన్‌రెడ్డి,రామకృష్ణరెడ్డి,అచ్చుత్ రెడ్డి పాల్గొన్నారు.

ముష్టిపల్లి గ్రామ జానపద కళాకారుల ఎంపిక

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

జానపద కళాకారుల రాష్ట్ర అధ్యక్షుడు వంగ శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని ముష్టిపల్లి గ్రామంలో జానపద కళాకారుల గ్రామ కమిటీ ఎన్నికలను నిర్వహించి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా జానపద కళా కారుల సంయుక్త కార్యదర్శి తుపాకుల వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ జానపద కళాకారుల సంఘం గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ గాదరి చంద్ర శేఖర్, గ్రామఅధ్యక్షులు సింగోటం.ప్రధాన కార్యదర్శిగా పి నిరంజన్, ఉపాధ్యక్షులుగా ఎం తిరుపతయ్య, తోల నరసింహ,కోశాధికారిగా బి. చిన్నమ్మ. సంయుక్త కార్యదర్శి.తోలకురుమయ్యపినారాయణ.సహాయ కార్యదర్శి. డి కుర్మయ్య, సి భూపతి,ప్రచార కార్యదర్శి తప్పెట చంద్రయ్య, కార్య వర్గ సభ్యులుగా జి నర్సమ్మ, జి నాగేశ్వరి. పి బాలమ్మ, జి బంగారమ్మ, చిన్న చిన్నమ్మ, ఈశ్వరమ్మ, జి చిట్టెమ్మ. బుడ్డయ్య. వెంకన్న, ఎర్రన్న, బుజ్జన్న, జ్యోతిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా జానపద కళాకారుల సంఘం సంయుక్త కార్యదర్శి. తుపాకుల వెంకటేష్. జిల్లా సలహాదారులు. తన్నీరు మల్లేష్. పెద్దకొత్తపల్లి మండలం. ప్రధాన కార్యదర్శి. డి కేశవులు, మండల. సంయుక్త కార్యదర్శి ఊసన్న గౌడ్ పాల్గొన్నారు.

యువత చేడు అలవాట్లకు దూరంగా ఉండాలి : డీఎస్పీ

నవ తెలంగాణ- అచ్చంపేట



యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాల వ్యసనాలతో అందమైన జీవితాలను నాశనం చేసుకోవద్దని అచ్చంపేట డిఎస్పి శ్రీనివాస్ సూచించారు. ఆదివారం నవ తెలంగాణతో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో గంజాయి వినియోగం పెరుగుతుందని, ప్రధానంగా యువత వినియోగిస్తున్నారని ప్రభుత్వం, ఉన్నత అధికారులు గుర్తించారు. అచ్చంపేట నియోజకవర్గంలో గంజాయిని పూర్తిగా నిర్మూలించడానికి పకడ్బందీగా నిఘా నిర్వహిస్తున్నామని తెలిపారు. పట్టణం లో వ్యాపారులు తమ వస్తువులను రోడ్లపైకి పెడుతున్నారు దీనిద్వారా ప్రజలు వాహనదారుల రాకపోగాలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వ్యాపారస్తులతో సమావేశం నిర్వహించి సమస్యలు లేకుండా చూస్తామన్నారు. అదేవిధంగా ప్రధాన రహదారులపై వాహనాలు నిలుపుదల చేస్తే పెనాల్టీలతోపాటు కేసులు నమోదు చేస్తామని హెచరించారు. అక్రమ ఇసుక రవాణా జరగడం లేదన్నారు. అలాంటిది మా దృష్టికి వస్తే వెంటనే కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. శాంతిభద్రతల విషయంలో పోలీసులకు ప్రజలు సహకరించాలన్నారు.

వంగూరు గ్రామ వర్తక సంఘం ఎన్నిక

నవ తెలంగాణ -వంగూరు

వంగూరు మండల కేంద్రంలో ఆదివారం గ్రామ వర్తక సంఘం గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. అధ్యక్షులుగా బాధ మౌని శేఖర్ గౌడ్ ఉపాధ్యక్షులు నామని దేవేందర్ కోశాధికారి జూలూరి రమేష్ ను ప్రధాన కార్యదర్శి గుడ్లనార్వ సుమన్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్తక సంగం నాయకులు అందరూ కలిసికట్టుగా ఉన్నట్లయితే ఏదైనా సాధించవచ్చు అని అన్నారు. రానున్న రోజులలో మా షాపులపై ప్రత్యేక దృష్టి పెట్టి రుణాలు అందించాలని కోరారు. మరియు కుటీర పరిశ్రమలు ఏర్పరచుకునే వారికి రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, సురేష్,యాదగిరి, సైదులు, రాఘవేందర్, వేణుగోపాలు, వేశాల బాలు జనార్ధన్, సత్యం ,నరసింహ, అక్కి బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌ఘాతానికి 9 గేదెల మృత్యువాత

నవతెలంగాణ - కొల్లాపూర్ రూరల్



ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి 9 గేదెల మృత్యువాత పడిన ఘటన నాగర్ కర్నూలు జిల్లా, కొల్లాపూర్ మండలం, మాచినేనిపల్లె గ్రామంలో ఆదివారం చోటుచేసుకున్నది.గ్రామస్తులు రైతులు తెలిపిన వివరాల ప్రకారం నాగర్ కర్నూలు జిల్లా, కొల్లాపూర్ మండలం, మాచినేనిపల్లె గ్రామంలో రోజు లాగే మేత మేయడానికి వెళ్లిన గేదెలు ప్రమాదవశాత్తు విద్యుత్‌ఘాతానికి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.ఈ గేదెలు బాల స్వామి గౌడ్, కురుమయ్య, నరసింహ గౌడ్, ధనుంజయ గౌడ్ లు అనే రైతులకు చెందినవని గుర్తించారు. గేదెలను నమ్ముకుని పాలు విక్రయిస్తూ బ్రతుకుతున్నామని రైతులు పెర్కోన్నారు. ప్రభుత్వమే మమ్మల్ని ఆదుకోవాలని రైతులు కోరారు.

రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వం

- ఓబీసీ చైర్మన్ వంగ గిరివర్ధన్ గౌడ్

నవతెలంగాణ- అచ్చంపేట



ఆగస్టు 15న రెండు లక్షల రుణం తీసుకున్న రైతులందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాఫీ చేయనున్నట్టు ,కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని ఓబీసీ చైర్మన్ వంగ గిరివర్ధన్ గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన నవ తెలంగాణతో మాట్లాడారు.నాగర్‌కర్నూలు జిల్లాలో మొదటి విడత 46780 రైతులకు సంబంధించిన లక్షలోపు రుణాలను 265 కోట్లను మాఫీ చేసిం దన్నారు. రెండో విడతలో 30501 రైతుల ఖాతాలో 297 కోట్లు జమ చేసిం దన్నారు. ఆగస్టు 15నరూ 2 లక్షలు తీసుకున్న రైతులకు పూర్తిస్థాయిలో రాష్ట్ర వ్యాప్తంగా రూ. 6 వేలా రూపాయలు రుణమాఫీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభు త్వానికి దక్కుతుందన్నారు. మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంతో మహిళా శక్తి పథకం ద్వారా వ్యాపార రంగం లోకి మహిళా సంఘాల సభ్యులకు రుణాలు ఇచ్చి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు.

అడ్డదారిలో అద్దె వాహనాలు

- అధికారుల "కార్ల "దందా కు అడ్డుకట్ట వేయాలి!
- ప్రభుత్వం పట్టించుకోవాలి!
- నిరుద్యోగ అద్దె వాహన దారులను ఆదుకోవాలి!!

నవ తెలంగాణ- కందనూలు

రవాణాశాఖ నిబంధనల ప్రకారం నడుచుకున్న నిరుద్యోగులు కొందరు అధికారుల చేష్టలతో రోడ్డు న పడుతున్నారు. సంబంధించిన రవాణా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు.దీంతో తెలుపు రంగు నెంబరు ప్లేట్ వాహన దారులు ప్రభుత్వ కార్యాలయాలలో తమ సొంత "వాహనాలను అద్దెకు పెట్టి నెలకు వేల రూపాయలు తీసుకొంటూ ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులను ఎగ్గొట్టుతున్నారు.ప్రభుత్వ కార్యాలయాలలో అద్దె కొరకు తిరుతున్న వాహనాలు పసుపు నెంబరు ప్లేట్ ను కలిగి ఉండాలి. వ్యక్తి గత అవసరాలకు



వినియోగించే వాటికి తెలుపు రంగు నెంబరు ప్లేట్ ఉండాలి.అద్దెకు నడిచే వాహనాలు పసుపు రంగు నెంబరు ప్లేట్ కలిగి ఉండాలని అధికారులు తెలిపారు. అందుకు ఏబీసీడీ సిరీస్‌లో టీవీఎక్స్‌యూ తదితర గుర్తులను నెంబరుల ముందు ఉండడానికి కేటాయించారు.అద్దె కోసం పసుపు రంగు ప్లేట్ లకు రవాణా శాఖ ప్రత్యేక నెంబరులు కేటాయింపు చేస్తుంది.అంతేకాక త్రైమాసిక పన్ను,అనుమతి పన్ను, సామర్థ్య పరిక్ష పన్ను తదితర పన్నులతో అద్దె వాహనాలు రోడ్డు మీదకు వస్తాయి.అనేక మంది ఈ పన్నుల నుండి తప్పించుకోవడానికి తెలుపు రంగు నెంబరు ప్లేట్‌లను వినియోగించుకుంటూ ప్రభుత్వ ఖజానా కు గండి కొడుతున్నారు.కావున ప్రభుత్వం పట్టించుకోవాలని తెలిపారు. నిరుద్యోగ అద్దె వాహన దారులను ఆదుకోవాలని వారు కోరారు.

ప్రభుత్వ కార్యాలయాలలో "అడ్డదారి"లో "అద్దె వాహనాలు" నడుస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా, అధికారులు, సిబ్బంది,వాహన దారులు కుమ్మక్కై ఇష్టారాజ్యంగా వ్యవహరించడం తో ప్రభుత్వానికి తీవ్రమైన నష్టం వాటిల్లుతోన్నది.

అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు..



ప్రభుత్వ కార్యాలయంలో టాక్సీ ఎల్లో బోర్డు వాహనాలు మాత్రమే వాడాలి ఎవరైనా సొంత వాహనాలు వాడుతున్నారని అభియోగం ఉన్నాయి మా దృష్టికి వస్తే వారిపై చర్యలు తీసుకుంటాం.

బాలు నాయక్,
జిల్లా రవాణా శాఖ అధికారి

స్వయం ఉపాధిని ప్రోత్సహించండి

ప్రభుత్వ ఉద్యోగం లేక స్వయం ఉపాధి కింద టాక్సీ వాహనాలు నడుపుకుంటున్న మాకు ప్రభుత్వ ఉద్యోగులు తమ సొంత వాహనాలను వాడుకుంటూ ప్రభుత్వ నిధికి గండి కొడుతున్నారు స్వయం ఉపాధి కింద మేము తెచ్చుకున్న వాహనాలను ప్రోత్సహిస్తే మాకు ఉపాధి ఇచ్చినట్లు అవుతుందని అధికారులు స్పందించి మాకు న్యాయం చెయ్యాలి

సయ్యద్ ,నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు

రైతులకు మెరుగైన సేవలు అందించాలి

- ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి

నవతెలంగాణ- కందనూలు

వ్యవసాయ దారుల ప్రయోజనాలను వారి కష్టాన్ని గుర్తించి పార్టీలైజర్ మరియు పెస్టిసైడ్స్ దుకాణాల యజమానులు వారికి నాణ్యమైన విత్తనాలను ఎరువులను మాత్రమే విక్రయించాలని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి కోరారు .ఆదివారం మండల పరిధిలోని గుడిపల్లి గ్రామంలో రైతు ఆగ్రోసిస్ విత్తనాల దుకాణాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న ఆయనను పలువురు నేతలు నిర్వాహకులు ఘనస్వాగతం పలికి పుష్పగుచ్చం అందించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రయోజనాలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. ప్రతి రైతుకు సాగునీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. రైతు బాగుంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నారని గుర్తుచేశారు. అందుకే రైతు రుణమాఫీతో పాటు అనేక పథకాలను ప్రణాళికలను సిద్ధం చేశారని



వివరించారు.నిర్వాహకులను ఈ సందర్భంగా అభినందించి నాణ్యమైన విత్తనాలను ఎరువులను క్రిమిసంహారక మందులను మాత్రమే విక్రయించాలని సూచించారు.

ప్రజల జీవితాలనుండె పాటలు పుడుతాయి

- ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్

నవ తెలంగాణ- కందనూలు

జీవితాలనుండే పాటపుడుతుందని,మానవత్వం,సామాజిక దృక్పధం , సిద్దాంతం పాట లక్షణాలని, పాట రాయాలనుకునేవారు వీటిని ఆచరించాలని ప్రముఖ కవి గాయకుడు శాసనమండలి సభ్యులు దేశపతి శ్రీనివాస్ కోరారు.ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సింగిల్ విండో సమావేశం హాల్‌లో నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక ,తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంయుక్తంగా నిర్వహించిన సభకు కల్వకోల్ మద్దిలేటి అధ్యక్షత వహించారు.పాట నిర్మాణం పై జరిగిన వర్క్ షాపులో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ పని పాటలనుండే శ్రమైక జీవితం నుండే పాటలు వస్తాయని ప్రజల జీవితాలతో పాటలు రచయితలు మమైకం కావాలని కోరారు. పల్లెల్లోనే ఎక్కువగా పాటలు వస్తాయని ప్రదానంగా కూలీలు రైతులు శ్రామికులు మహిళలు పలుకుబడులు పుడుతాయని అందుకు నిదర్శనం ప్రజాయుద్ధనౌక గద్దరన్న నే ఆయన పాటలను ఉదాహరణ పూర్వకంగా పాటలు పాడుతూ ఆయన పాటించిన ప్రమాణాలను సిద్ధాంతాన్ని జీవితాన్ని దేశపతి వివరించారు.పాలమూరు మట్టిబిడ్డ పురుషోత్తం అంటూపౌరహక్కులకు ప్రాణం పోసిన నేతంటూ.. వట్టికోట ఆళ్వారు స్వామి గూడ ఆంజన్న ప్రజాయుద్ధనౌక గద్దరన్నా వందనాలు అంటూ అమరులపై ప్రజాగీతాలాపించారు.ఒక పాట రాయాలంటే వెయ్యి పాటలను వినాలిఆత్మలను పలికించే భాష కావాలని,కవి గాయకుల రక్తంలోనే శృతి జీర్ణం కావాలని మానవీయ స్పందన కావాలన్నారు.దాశరథి, గోరటివెంకన్న పాల్కూర్కి సోమన్న, పోతన,తెలంగాణ కవులు సుద్దాల హన్మంత్,సదాశివుడు అనుసరించిన బాణీలను వారి కవిత్వాన్ని వివరిస్తూ పాడుతూ సభను రక్తికట్టించారు.ప్రతి గాయకుడు నిత్యవిద్యార్థిగా చైతన్యం కావాలని ఆధ్యయనం పరిశీలన మహానుభావుల చరిత్రలను చదువాలని కోరారు.విశిష్ట అతిథిగా హాజరైన డాక్టర్ పసునూరి రవీందర్ మాట్లాడుతూ జానపద బాణీలు తెలంగాణ సాయుధపోరాటం కారంచేడు చుండూరు, పదిరి కుప్పం వేంపేట తెలంగాణ మలిదశ ఉద్యమం, ప్రజానాట్యమండలి జననాట్య మండలి ఆయా కాలాలలో వచ్చిన ఉద్యమాలలోని కవులు, గాయకులు పాడిన పాటలను వివరిస్తూ వీటిని ప్రతిగాయకుడు అధ్యయనం చేయాన్నారు.ఈ సందర్భంగా దేశపతి శ్రీనివాస్ పసునూరి రవీందర్‌లను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ప్రఖ్యాత రంగస్థల కళాకారులు డి.రాములు, కవి సామాజిక ఉద్యమ కారులు ఎదిరెపల్లి కాశన్న, జయప్రకాష్, నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక అధ్యక్షులు వనపట్ల సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి పి వహీద్ ఖాన్ ,గౌరవ అధ్యక్షులు కందికొండ మోహన్,నీరటి బాలీశ్వర్, ఇద్రీస్ ,గౌస్ పాష, విజయకాంత్, దేవదానం, గడ్డంపల్లి భూపాల్ రెడ్డి, దేవరపాక ప్రభాకర్,జక్కా గోపాల్ ,దేవరపాగ కృష్ణయ్య ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



దేశంలో నిరుద్యోగం పెరగడానికి కేంద్ర ప్రభుత్వ విధానాలే కారణం

- జిల్లాలో పరిశ్రమలను స్థాపించాలి
- యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి
- ఏఐవైఎఫ్‌రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర

నవతెలంగాణ- కందనూలు

దేశంలో నిరుద్యోగం పెరగడానికి కేంద్ర ప్రభుత్వ విధానాలే కారణమని, జిల్లాలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను స్థాపించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా నిర్మాణ సమావేశం నాగర్ కర్నూల్ లోని లక్ష్మణాచారి భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగం పెను భూతంలా మారిందన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన గత పది సంవత్సరాల కాలం లో ప్రభుత్వ రంగ సంస్థలు మూసివేతకు గురయ్యాయని అన్నారు. నిరుద్యోగం పెరగడం



వలన దేశంలో ఆర్థిక సమతుల్యత తగ్గుతుందని తెలిపారు. దేశ స్థూలఉత్పత్తిలో వ్యత్యాసాలు కనపడు తాయన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం యువత పట్ల నిర్లక్ష్య ధోరణి కనబరుస్తూ కాలయాపన చేస్తున్నదని మండిపడ్డారు. కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేసే విధానాలనే కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నదని, 140కోట్ల జనాభా ఉన్న మన దేశంలో సగానికి పైగా యువతే ఉన్నదన్నారు. కానీ వారికి అవసరమైన ఉపాధి అవకాశాలు కల్పించడంలో అలసత్వం వహిస్తున్నారు. యువతలో చీలికలు తెచ్చి పబ్బం గడపాలనే మోడీ విధానాలను తిప్పికొట్టాలని వారు పిలుపు నిచ్చారు. నాగర్ కర్నూల్ జిల్లాలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం సీపీఐ నాగర్ కర్నూలు జిల్లా కార్యదర్శి బాల నర్సింహా మాట్లాడుతూ మోదీ విధానాలు ప్రజల మధ్య వైషమ్యాలు పెంచేలా ఉన్నాయని, దేశ అభివృద్ధి కి కారకులు యువత అని కానీ ఆ యువత పట్ల పాలకులు నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. జిల్లాలో ఉన్న సమస్యలపై యువజన సంఘం నిరంతరం పోరాటాలు నిర్వహిం చాలన్నారు.డ్రగ్స్, మాధకద్రవ్యాల బారిన పడకుండా యువతను చైతన్యపరచాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి బిజ్జ శ్రీనివాసులు, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దేశ మోని,ఆంజనేయులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మధు గౌడు, శివకృష్ణ ,శివలీల, బాలపీరు, ధర్మ రాజు, కుర్మయ్య, లక్ష్మీపతి, శివ కుమార్, సాయితేజ, కుర్మయ్య, పాల్గొన్నారు.

సమస్యలతో సతమతం

ఈ గ్రామాల్లోని ప్రజలు భూ సమస్యలు పరిష్కరించుకునేటందుకు ఆఫీసుల చుట్టూ తిరుగుతూ కాలం గడిచిపోతుందే తప్ప పనులు అవడం లేదంటూ ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం ధరణిని ప్రవేశపెట్టినప్పుడు కొందరి రైతుల భూములు ఒకరి భూమి మరొకరిపై పడడంతో అట్టి సమస్యలను పరిష్కరించుకునేందుకు చాలా కాలం గడిచిపోతుండడంతో తమ సమస్యలను ఎలా పరిష్కరించుకోవాలో ఎవరికి చెప్పుకోవాలో అర్థం కానీ పరిస్థితి ఉందని గ్రామస్తులు తెలిపారు.

- పరిష్కారం కాని ప్రజల సమస్యలు
- అధికారుల తాత్సారంతో నలిగిపోతున్న ప్రజలు



నవతెలంగాణ- కోడేరు

కోడేరు మండలంలో 22 గ్రామపంచాయతీలున్నాయి.అయితే గత ప్రభుత్వం సింగయపల్లి, తుర్కదిన్నె, రాజాపూర్, ముత్తిరెడ్డిపల్లి, మాచినేనిపల్లి గ్రామాలను నూతనంగా ఏర్పాటైన ఏదుల మండలంలో కలపడంతో పలు గ్రామాల ప్రజల సమస్యలు పరిష్కారం అవడం లేదంటూ ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అయితే ప్రస్తుతం నూతన మండలం ఏదుల మండలంలో ఈ ఐదు గ్రామాల ప్రజలు స్థానికంగా సర్టిఫికెట్లు తీసుకుంటున్నారే తప్ప భూ రిజిస్ట్రేషన్లు అవడం లేదంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ గ్రామాల్లోని ప్రజలు భూ సమస్యలు పరిష్కరించుకునేటందుకు ఆఫీసుల చుట్టూ తిరుగుతూ కాలం గడిచిపోతుందే తప్ప పనులు అవడం లేదంటూ ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం ధరణిని ప్రవేశపెట్టినప్పుడు కొందరి రైతుల భూములు ఒకరి భూమి మరొకరిపై పడడంతో అట్టి సమస్యలను పరిష్కరించుకునేందుకు చాలా కాలం గడిచిపోతుండడంతో తమ సమస్యలను ఎలా పరిష్కరించుకోవాలో ఎవరికి చెప్పుకోవాలో దిక్కుతోచడం లేదంటూ పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ధరణి ప్రారంభం అయినప్పటి నుంచి ఒకరి భూములు మరొకరిపై పడి చాలా సమస్యలకు తావిచ్చింది. అయినప్పటికీ కోడేరు మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో నైన పరిష్కరించుకుందాం అనుకుంటే నూతనంగా ఏదుల మండలం ఏర్పాటు కావడంతో భూ సమస్యలు అలాగే పెండింగ్ లోనే ఉండిపోయాయి తమ సమస్యలకు పరిష్కారం దొరకడం లేదు అంటున్నారు.

ధరణితో ఒకరి భూమి మరొకరిపై పడింది.

మాది ముత్తిరెడ్డి పల్లి గ్రామం మేము ధరణి రాకముందు ఎవరి భూమి వారిపై ఉండేది అయితే ధరణి ప్రారంభమయ్యాక మా భూమి మరొకరిపై పడి నానా అవస్థలకు గురవుతున్నాము ధరణి స్టార్ట్ అయినప్పటి నుంచి నేటి వరకు మా భూమి సమస్యలు పరిష్కరించుకోలేకపోతున్నాం.

నాగరాజు, ముత్తిరెడ్డిపల్లి.

భూ రికార్డుల ను పంపలేదు



ముత్తిరెడ్డిపల్లి, సింగాయిపల్లి, రేకులపల్లి, మాచినేనిపల్లి ,తుర్కదిన్నె గ్రామాలకు చెందిన భూమి రికార్డులను ఏదుల మండల కేంద్రానికి పంపలేదు. కోడేరు మండల కేంద్రంలోనే ఉన్నాయి. వాటికి సంబం ధించిన ఆదేశాలు వచ్చిన వెంటనే ఏదుల మండల కేంద్రానికి పంపుతాం.

తహసిల్దార్, విజయ్ కుమార్, కోడేరు.

రెండు మండలాల మధ్య నలిగిపోతున్న ప్రజలు



రెండు మండలాల మధ్య ప్రజలు నలిగిపోతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి తుర్క దిన్నె, సింగయపల్లి, మాచినేనిపల్లి, రేకులపల్లి, ముత్తిరెడ్డి పల్లి గ్రామాలను కొత్త మండలంలో కలపాల లేదా పాత మండలంలోనే ఉంచాలా అనే విషయంపై తక్షణమే అధికారులు స్పందించి నిర్ణయించాలన్నారు.అలాగే ధరణికి సంబం ధించిన సమస్యలను అధికారులు తక్షణమే పరిష్కరించాలని అన్నారు. ధరణి ప్రారంభమైనప్పటి నుంచి ఒకరి భూమి వేరొకరికి పడడంతో రైతులు నానా అవస్థలకు గురవుతున్నారని ఆఫీసుల చుట్టూ తిరుగుతూ కాలం వృధా అవుతుంది తప్ప పని అవ్వడం లేదు. అధికారులు వెంటనే స్పందించి ధరణి సమస్యలను పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలి.

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పి .నరసింహ

సర్టిఫికెట్ల జారీకి పరిమితమైంది



మాది రేకులపల్లి గ్రామం. నూతనంగా ఏర్పాటైన ఏదుల మండలం సర్టిఫికెట్ల జారీకే పరిమితమైందే తప్ప భూ సమస్యలు పరిష్కారం అవడం లేదు. మా గ్రామంలోని పలువురు రైతుల భూ సమస్యలు పరిష్కరించుకుందాం అనుకుంటే నూతన మండలం ఏదుల ఏర్పాటు కావడంతో తరచుగా ఏదుల మండలానికి వెళ్లి అక్కడ తహసిల్దారును అడిగితే మాకు ఎలాంటి భూ రికార్డులు పంపలేదని చెప్పారు.

పాపియా నాయక్, రేకులపల్లి గ్రామం.

నవతెలంగాణ
4
నారాయణపేట
సోమవారం | ఆగస్టు 12, 2024 | www.navatelangana.com

సమసమాజ స్థాపకకు కృషి చేద్దాం

- సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి బీ.రాము





నవతెలంగాణ - నారాయణపేట

సమానహక్కులు, సంపద, శ్రమకు తగ్గ ఫలితం అందే సమ సమాజ స్థాపన కోసం అందరం పోరాటం చేయాలని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి బీ.రాము అన్నారు. ఆదివారం సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ నారాయణపేట డివిజన్ రాజకీయ శిక్షణ తరగతులు నారాయణపేట మండలంలోని, కోటకొండ గ్రామంలో నిర్వహించారు. ఈ తరగతులకు సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కె.కాశీనాథ్ ప్రారంభ ఉపన్యాసం చేశారు. చారిత్రక భౌతిక వాదం అనే క్లాసును బీ.రాము బోధిస్తూ సమాజంలో ఆది మానవుడు తను బతకడం కోసం ఎలాంటి దోపిడీ లేకుండా మనుగడ సమానం ఆహారం స్వీకరించి సమానంగా పంచుకొని తిన్నారన్నారు. క్రమంగా ఆహారం అవసరానికి మించి పోగుపడిన తర్వాత దానిమీద అధికారం ప్రారంభమమైందని, ఆహారం కోసం వేటాడే సమయంలో ఒక గుంపును మరో గుంపు ఓడించి, ఓడిన గుంపును బానిసలుగా చేసుకొని బానిస సమాజంగా, భూస్వామ్య సమాజంగా.. పెట్టుబడిదారి సమాజంగా ప్రస్తుతం నడుస్తున్నదని అన్నారు. ప్రస్తుత పెట్టుబడి దారి సమాజంలో మనిషి నాగరికంలో ఎంత అభివృద్ధి జరిగినా దోపిడీ రోజుకు రోజుకి పెరుగుతోందని, దోపిడీ పోవడం లేదని, 10 శాతం మంది చేతుల్లో సంపద అధికారం పొగబడి ఉందన్నారు. సంపద కోసం అధికారాన్ని, మతాన్ని అడ్డం పెట్టు కుంటున్నారన్నారు. అధికారం చలయిస్తూ అదే అధికారం మాటున నమ్ముకున్న ప్రజలను దోపిడీ చేస్తున్నారని అన్నారు. ఈ సమాజం కులాలు, మతాలు, స్త్రీ, పురుష అసమానతలు, ధనిక పేద అంతరాలతో నిండిపోయి కూలిపోయిందన్నారు. సమాజంలో విద్య, వైద్య అధికారం సంపద అది అందరికీ దక్కాలంటే చైతన్యవంతమైన మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో దోపిడీ వ్యవస్థను కూల్చడం కోసం ప్రజలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి మండల కార్యదర్శి బీ.నరసింహ అధ్యక్షత వహించారు. ఈ తరగతుల్లో జిల్లా నాయకులు యాదగిరి, కాలేశ్వర్, విజయలక్ష్మి, బీ.రాము, డివిజన్ నాయకులు కె.నర్సింలు, ప్రశాంత్, హాజీమలగ్, నారాయణ, సాయికుమార్, అంజి, ఏ.నరసింహ, బాలకృష్ణ, రాములులతో పాటు పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మారణకాండకు నిరసనగా పేటలో ర్యాలీ



నవతెలంగాణ - నారాయణపేట

బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులు, మారణకాండను నిరసిస్తూ హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆదివారం నారాయణపేటలో ర్యాలీ రణ గర్జన నిర్వహించారు. పట్టణంలోని సుభాష్ రోడ్డు నుంచి సెంటర్ చౌక్, పాత బస్టాండ్, నర్సిరెడ్డి చౌరస్తా వరకు వందలాది మంది ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీలో బాంగ్లాదేశ్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కుక్కల్లారా బంగ్లాదేశ్ ప్రభుత్వం హిందువులపై జరుగుతున్న మారణకాండను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ఈ ర్యాలీలో పార్టీలకతీతంగా నారాయణపేట యువకులు కదం తొక్కి, హిందుత్వ నినాదాలతో మార్మోగించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ హిందూ వాహిని ఏబీవీపీ బీజేవైఎం, బీకేఎస్, వివిధ రాజకీయ పక్షాల కార్యకర్తలు పాల్గొన్నారు. సత్యనారాయణ చౌరస్తా దగ్గర దాదాపు అరగంట రోడ్డును బ్లాక్ చేసి బాంగ్లాదేశ్ లో జరుగుతున్న దురాగాతలపై వక్తలు ప్రజలకు వివరించారు. బాంగ్లాదేశ్‌లో జరుగుతున్న హిందువులపై దారుణ మారణకాండను ఆపడానికై తక్షణ కర్తవ్యాన్ని యుద్ధ ప్రాతిపదికన తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఇంటింటికీ రాజ్యాంగ..

ప్రతులను పంపిణీ చేయాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి కొండన్న



నవతెలంగాణ - మక్తల్

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేరాలని అనే పిలుపు తో పాటు , ఇంటింటికీ రాజ్యాంగ ప్రతులను పంపిణీ చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ నారాయణపేట జిల్లా కార్యదర్శి కొండన్న అన్నారు. శనివారం మక్తల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సీపీఐ పార్టీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దేశంలోని పేదలు , బడుగు, బలహీన వర్గాలు , ఎస్సీ ఎస్టీ, బీసీ , మైనార్టీ ఆదివాసీలకు అంబేద్కర్ రాసిన రాజ్యాంగ ఫలాలు నేటికీ సమగ్రంగా అమలు జరగడం లేదని , ఫలితంగా రాజ్యాంగ ఫలాలకు దూరమవుతున్న స్థితి ఉన్నదని అన్నారు. ప్రభుత్వమే రాజ్యాంగం పట్ల ప్రజలకు చైతన్యం కలిగించే కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బాబాసాహెబ్ భీమ్రావు రాంజీ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ ప్రతులను అధికారికంగా 22 భాషల్లో ముద్రించి దేశ వ్యాప్తంగా ఇంటింటికీ పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేష్, ఏఐటీయూసీ నాయకులు వెంకటేష్ , శ్రామిక మహిళా యూ నియన్ నాయకులు నారాయణమ్మ , సరోజమ్మ , నర్సమ్మ , దేవమ్మ , లక్ష్మణ్ , రాజు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే

నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని మల్లేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కథలప్ప కూతురి వివాహవేడుకల్లో మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మక్తల్ ఊట్కూ ర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, వధూవరుల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోవద్దు : ఎస్పీ



నవతెలంగాణ - నారాయణపేట

సైబర్ నేరగాళ్లు డబ్బు దోచేస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి లేదా డయల్ 100 కి కాల్ చేయాలని ఎస్పీ యోగేష్‌గౌతమ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్సీఆర్పీ పోర్టల్ (www.cybercrime.gov.in) లో ఫిర్యాదు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ వారు తక్షణమే స్పందిస్తారని ఎస్పీ తెలిపారు. సైబర్ నేరగాళ్ల నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికావద్దని తెలిపారు. అనేక రకాలుగా సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేయడం జరుగుతుందని, అధిక లాభాల కోసం ఆశపడి ఆన్‌లైన్‌లో పెట్టుబడి పెట్టకండి, ఎవరో చెప్పింది విని లేదా సోషల్ మీడియాలో యాడ్స్ చూసి మోసపోవద్దని సూచించారు. మీరు పెట్టుబడి పెట్టండి .. మీ బంధుమిత్రులతో పెట్టుబడి పెట్టించి అదిక లాభాలు పొందండి అంటూ ఆశ చూయించే చైన్ ఇన్వెస్ట్మెంట్ మోసపూరితమైనదని గ్రహించాలని తెలిపారు. ఎవరైనా కొత్త వ్యక్తులు మీకు క్యూఆర్ కోడ్ పంపించి దాన్ని స్కాన్ చేస్తే మీకు డబ్బులు వస్తాయని చెప్తే నమ్మవద్దని, అది సైబర్ మోసం అని గ్రహించాలని అన్నారు. ఆన్‌లైన్ యాప్స్ ద్వారా ప్రాణాలకు ముప్పని హెచ్చరించారు. ప్రజలు సైబర్ నేరగాళ నుంచి జాగ్రత్తగా ఉండాలని, తోటి వారికి జాగ్రత్త ఉండాలని తెలపాలని సూచించారు.

సమస్యల వలయంలో.. గ్రామాలు

- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందుల్లో గ్రామస్తులు
- స్థానికంగా ఉండని పంచాయతీ కార్యదర్శులు

నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని ఆయా గ్రామాల్లో సమస్యలు ఎక్కడికక్కడే తిష్టవేశాయి. ప్రజా ప్రతినిధుల పదవి కాలం ముగియడంతో ప్రభుత్వం గ్రామాలకు ప్రత్యేక అధి కారులుగా నియమించింది పల్లెల్లో ప్రత్యేక అధికారుల పాలన గాడి తప్పుతుందని ఆరోపణలు లేకపోలేదు. మండలంలోని ఆయా గ్రామాల్లో నెలకొన్న సమ స్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమవతున్నారని విమర్శలు లేక పోలేదు. ప్రత్యేక పాలనలో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న పరిస్థితి నెలకొన్నది అక్కడక్కడ గ్రామాలలో అంతర్గత రోడ్ల ఇరువైపున గడ్డి పిచ్చి మొక్కలు పెరిగిపోయి అపరిశుభ్రంగా దర్శనమిస్తున్నాయి. గ్రామాలలో అక్కడక్కడ ఏర్పడిన గుంతల్లో మురుగు నీరు నిల్వ ఉండడంతో దుర్వాసన వెదజల్లుతోంది. మండల పరిధిలోని సమస్తపూర్ గ్రామంలో ఓ ఇంటి దగ్గర పెద్ద గుంత ఏర్పడింది. దీంతో వర్షం నీరు నిల్వ ఉంటుందని స్థానికులు వాపోతున్నారు. చిన్నపొర్ల గ్రామంలోని పశువుల ఆసుపత్రి భవనం పక్కన పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి అపరిశుభ్రంగా మారింది. అలాగే వాటర్ ప్లాంట్ పక్కన మినీ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద పెద్ద గుంత ఏర్పడింది. దీంతో వర్షపు నీరు, మురుగు కాలువ నీరు చేరి దుర్వాసన వెదజల్లుతోందని ఆ ప్రాంతవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ ప్రాంతంలో విషసర్పాలు సంచరిస్తుండటంతో భయాందోళనకు గురయ్యే పరిస్థితి దాపురించిందని స్థానికులు పేర్కొంటున్నారు. మురుగు కాంఇంగా దోమలు అధికమై రాత్రి సమయంలో ప్రశాంతంగా నిద్ర పోయే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యలపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేకుండా పోయిందని విధి ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా మండల ప్రత్యేక అధికారులు గ్రామాల వైపు పూర్తిస్థాయిలో దృష్టి సారిస్తే కొంతమేరకు సమస్యలు పరిష్కారమవుతాయని మండల ప్రజలు ఆశాభవం వ్యక్తం చేస్తున్నారు.





స్థానికంగా ఉండని గ్రామ కార్యదర్శులు..

మండలంలోని 23 గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శి స్థానికంగా ఉండి ప్రజల సమస్యలు పరిష్కరించాల్సి ఉండగా అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్న పరిస్థితి దాపురించిందని స్థానికులు పేర్కొం టున్నారు. పట్టణ ప్రాంతాల నుంచి వచ్చి వెళ్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 23 గ్రామ పంచాయతీలకు పంచాయతీ కార్యదర్శులు ఉండాల్సిన ఉండగా 16 గ్రామ పంచాయతీలకు మాత్రమే పంచాయతీ కార్యదర్శులు ఉన్నారని మిగతా గ్రామ పంచాయతీలైన బిజ్వార్ , చిన్న పొర్ల, కొల్లూర్, లక్ష్మీ పల్లి , మల్లేపల్లి , తిప్రస్ పల్లి , ఎర్గట్‌పల్లి, పెద్దపొర్ల గ్రామాలకు ఇన్‌చార్జీ గ్రామచాయతీ కార్యదర్శులు గా కొనసాగుతున్నారని సమాచారం. దీంతో ఇన్చార్జి కార్యదర్శులు గ్రామాలకు సరిగ్గా వెళ్లకపోవడంతో ప్రజలు కార్యదర్శులకు ఫోన్ చేసి ఎక్కడ ఉంటే అక్కడ వెళ్లి లేదా మండల హెడ్ క్వార్టర్ కు వెళ్లి లేదా గ్రామానికి రెండు మూడు రోజులకు ఒకసారి వచ్చినప్పుడు అవసరం ఉన్న పనులు చేసుకునే పరిస్థితి నెలకొందని ఆయా గ్రా మాల ప్రజలు పేర్కొంటున్నారు. ఇన్‌చార్జీ కార్యదర్శులుగా ఉన్న గ్రామాలకు వెంటనే పంచాయతీ కార్యదర్శులను నియమించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఏదేమైనా స్థానికంగా పంచాయతీ కార్యదర్శులు ఉంటే ప్రజల , గ్రామ సమస్యలు పరిష్కారం అవుతాయని మండలప్రజలు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు.

పంచాయతీ కార్యదర్శిని నియమించాలి..



గ్రామానికి రెగ్యులర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి నియమించాలి. రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శి లేకపో వడంతో గ్రామంలోని సమస్యలు పరిష్కారం కావడంలేదు. సమస్యలపై అధికారులు అధికారులు స్పందించాలి .

- ఈశ్వర్,మాజీ ఉపసర్పంచ్ , పెద్ద పొర్ల.

సమస్యలు పరిష్కరించాలి..



గ్రామంలో నెలకొన్న పశువుల ఆసుపత్రి సమీపంలో పిచ్చి మొక్కలు పెరిగి పాములు సంచరిస్తున్నాయి. పిచ్చి మొక్కలను తొలగించాలి. అలాగే మినీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో ఏర్పడిన గుంతను పూడ్చాలి. గ్రామంలో పరిశుభ్రతపై దృష్టి సారించాలి.

- ఇర్షత్ , చిన్న పొర్ల.

రోడ్డుపై పారుతున్న వాగునీరు..!

- భారీ వర్షం వస్తే చాలు.. రాకపోకల అంతరాయం
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు
- ఇబ్బందుల్లో ప్రజలు, వాహనదారులు
- కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా సమస్యను పరిష్కరించాలని ప్రజల వేడుకోలు



నవ తెలంగాణ - ఊట్కూర్

భారీ వర్షం కురిస్తే చాలు మండలంలోని బిజ్వార్ - అవుసలోనిపల్లి గ్రామాల మధ్య ఉన్న రోడ్డుపె వాగునీరు పారుతోంది. దీంతో వాహన, పాదచారుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. ఇటీవల నారాయణపేట నుంచి జక్లేర్‌కు వెళ్లే బస్సు వాగు పారుతుండడంతో బస్సును దాదాపు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న అవుసలోని పల్లి గ్రామానికి రివర్స్‌లో బస్సు డ్రైవర్ తీసుకుని వచ్చారు. అలాగే నర్వ నుంచి నారాయణపేటకు వెళ్లే బస్సు వాగు నీరు అధికంగా పారుతుండటంతో బిజ్వార్ గ్రామం వద్ద బస్సును మలుపు కొని ఉట్కూర్ మీదుగా నారాయణ పేటకు వెళ్లినట్లు సమాచారం. దీంతో ప్రయాణికులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొందని ఆయా గ్రామాల ప్రజలు , వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో పక్క అవుసలోని పల్లి గ్రామస్తులకు కొందరి పొలాలు వాగు అటువైపు ఉండడంతో రైతులకు వాగు దాటి వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. గంటల తరబడి నిరీక్షించే పరిస్థితి నెలకొన్నదని రైతులు వాపోతున్నారు.

గ్రామాలకు వెళ్ళలేని పరిస్థితి..

నారాయణపేట, హైదరాబాద్ ప్రధాన రహదారి నుంచి పెద్ద జట్రం ,అవుసలోని పల్లి , బిజ్వార్ , కొత్తపల్లి , పులి మామిడి , జక్లేర్ తదితర గామాలకు అనునిత్యం బస్సులు, ద్విచక్ర వాహనాలు , ప్రైవేట్ వాహనాలు, పొలాలకు వెళ్లి ఎడ్ల బండ్లు, రైతులు, బాటసారులు రాకపోకలు కొనసాగిస్తుంటారు. అవుసలోనిపల్లి - బిజ్వార్ గ్రామాల మధ్య ఉన్న వాగు పెద్ద వర్షం వస్తే చాలు పారుతోంది. దీంతో ప్రతి ఏడాది రాకపోకలకు ఇబ్బందికరంగా మారుతుందని ద్విచక్ర వాహనదారులు, ప్రజలు వాపోతున్నారు. పారుతున్న వాగు తగ్గేవరకు గంటల తరబడి వేచి చూసే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ.. ఫలితం శూన్యం

అవుసలోనిపల్లి బిజ్వార్ గ్రామాల మధ్య ఉన్న వాగు తో వర్షాకాలం వస్తే చాలు ఇబ్బందికరంగా మారుతోందన్న విషయాన్ని అనేకసార్లు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్న వింటున్నారే.. తప్పా పరిష్కరించడంలేదని ప్రయాణికులు, వాహనదారులు పేర్కొంటున్నారు. ఏళ్ల తరబడి సమస్య మాత్రం ఎ క్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైందని ఇరు గ్రామ ప్రజలు, వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . కాంగ్రెస్ ప్రభుత్వమైన స్పందించి రెండు గ్రామాల మధ్య ఉన్న వాగు దగ్గర కల్వర్టు(బ్రిడ్జీ)నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

కల్వర్టు నిర్మించాలి..



ప్రతి సంవత్సరం వర్షాకాలంలో వాగు దగ్గర ఇబ్బందికరంగా మారుతోంది. రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. గంటల తరబడి వేచి చూసే పరిస్థితి నెలకొంటుంది. వాగు దగ్గర కల్వర్టు నిర్మాణం చేయాలి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజలు, వాహనదారుల ఇబ్బందులు గుర్తించి సమస్యను పరిష్కరించాలి.

- పీ. వెంకటయ్య , అవుసలోనిపల్లి.

ప్రజల ఇబ్బందులను గుర్తించాలి



అవుసలోనిపల్లి - బిజ్వర్ గ్రామాల మధ్య ఉన్న వాగు పెద్దవర్షం వస్తే నిండి పారుతుంది. దీంతో వాహనదారులకు ఇబ్బం దికరంగా మారుతోంది. కల్వర్ట్ నిర్మాణం చేపట్టాలి. బిజ్వార్ - పులి మామిడి గ్రామాలకు వెళ్లే రోడ్డుపై బిజ్వర్ గ్రామ చెరువు కట్ట దాటిన తర్వాత ఉన్న వాగు వద్ద వర్షాకాలంలో రాకపోకలకు ఇబ్బందికరంగా మారుతోంది.

- మహేష్ గౌడ్, బిజ్వార్ .

గుంతలమయంగా రోడ్లు ...!

- ఇబ్బందుల్లో వాహనదారులు, ప్రజలు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు
- అధ్వానంగా మారిన రోడ్లకు మోక్షమెప్పుడో..?

నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని వివిధ గ్రామాలల రహదారులు గుంతల మాయంగా మారి అధ్వానంగా మారాయి. దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొందని వాహనదారులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధ్వానంగా తయారైన రహదారులకు మోక్షం ఎప్పుడోనని మండల ప్రజలు పేర్కొం టున్నారు. మండలంలోని పులిమామిడి నుంచి చిన్నపొర్ల గ్రామానికి వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. ఈ రహదారి పులిమామిడి లోని కోటపక్క వీధి ప్రారంభం నుంచి చిన్నపొర్ల గ్రామానికి వెళ్లే రహదారిలో దాదాపు 3 కిలోమీటరు వరకు.. అలాగే చిన్న పొర్ల ప్రారంభ రహదారి కూడా ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలు పడి అధ్వానంగా మారి ద్విచక్ర వాహనాలు కూడా తిరుగలేని పరిస్థితి దాపురించింది. అయినప్పటికీ ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడంలేదని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఈ రహదారి మరమ్మ తులకు నోచుకుంటే కొల్లూర్, చిన్నపొర్ల, పెద్దపొర్ల గ్రామ ప్రజలకు పులిమామిడి మీదుగా జక్లేర్ అంతరాష్ట్ర రహదారికి చేరుకోవడానికి దాదాపు 18 కిలోమీటర్ల దూర భారం తగ్గుతుందని ఆయా



గ్రామాల ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తక్ష ణమే అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజల ఇబ్బందులను గుర్తించి రహదారికి మరమ్మతులు చేపట్టి ప్రయాణికుల ఇబ్బందులను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

రహదారులకు మరమ్మతులు చేయించండి..

చిన్నపొర్ల నుంచి పులిమామిడి గ్రామానికి వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. చిన్నపొర్ల నుంచి పులిమామిడి గ్రామ మీద జక్లేర్ అంత రాష్ట్ర రహ దారికి చేరుకోవడానికి దాదాపు 20 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. అధి కారులు, ప్రజాప్రతినిధులు రోడ్డు మరమ్మతు చేయించాలి.

- మహేష్ కుమార్ గౌడ్, సామాజిక కార్యకర్త, బిజ్వార్.

ప్రతిభా పురస్కార అవార్డులకు దరఖాస్తు చేసుకోండి

నవ తెలంగాణ - మరికల్

నారాయణపేట జిల్లాలోని నాయీ బ్రాహ్మణ విద్యార్థులకు 2023-24 విద్యా సంవత్సరానికి గాను ప్రతిభ పురస్కార అవార్డుల కోసం ఈ నెల 20వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు కోరారు. పదవ తరగతి లో 9 జీపీఏ నుంచి 10 జీపీఏ వరకు ఇంటర్ 9 లో 9 జీపీఏ నుంచి పది జీపీఏ వరకు, డిగ్రీలో 9 జీపీఏ నుంచి పది జీపీఎ వరకు విద్యార్థులు తమ జిరాక్స్ సర్టిఫికెట్లను జిల్లా సంఘం అధ్యక్షులకు పంపించాలని, అలాగేఎంసెట్ నీటిలో సీట్లు పొందిన విద్యార్థులకు పురస్కార అవార్డులు అందజేయనున్నట్లు తెలిపారు. ఆయా మండల నాయీ బ్రాహ్మణ సంఘాల నాయకులు 20వ తేదీ లోపు తమ తమ మండలాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల పూర్తి వివరాలు జిల్లా అధ్యక్షులు అశోక్ కుమార్ , జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ కి సమాచారం అందించాలని కోరారు. సెల్ నెంబర్ 9985441221, 9381543395, లకు గాని 998 998 5552 కు సమాచారం ఇవ్వగలరు.

బైక్ ర్యాలీని విజయవంతం చేయండి

నవ తెలంగాణ - నర్వ

మక్తల్ నియోజకవర్గంలో సోమవారం జరగబోయే రాజీవ్ గాంధీ స్మారక జ్యోతి యాత్ర, బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నర్వ అధ్యక్షుడు చెన్నయ్య సాగర్ కోరారు. మక్తల్ నియో జకవర్గం శాసన సభ్యులు వాకిటి శ్రీహరి నాయకత్వంలో జరుగుతున్న ఈ ర్యాలీలో నర్వ మండ లంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్య కర్తలు, యువ నాయకులు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నవతెలంగాణ - ధన్వాడ

ఈ నెల 20 వరకు వివిధ రాష్ట్రాల గుండా దేశ రాజధాని ఢిల్లీ వీరభూమి చేరే క్రమంలో సోమవారం ఉదయం రాయచూర్ నుంచి బయలుదేరి మక్తల్ గుండా నారాయ ణపేటకు చేరుకొని కర్ణాటక రాష్ట్రం గుల్బర్గా చేరుకొనున్నట్లు తెలిపారు. ఈ యాత్రకు మన నియోజకవర్గం నుంచి సంఘీభావంగా సింగారం గేట్ దగ్గర వారికి స్వాగతం పలుకుతూ బైక్ ర్యాలీతో నారాయణపేట పట్టణం గుండా రాష్ట్ర సరిహద్దైన జిలాల్ పూర్ గ్రా మం వరకు యాత్రను సాగనంపుటకు అధిష్టానం నిర్ణయించినట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యురాలు చిట్టెం పర్ణికరెడ్డి , నియో జకవర్గ బా ధ్యులు , పెద్దలు కుంభం.శివకుమార్ రెడ్డి పాల్గొం టున్నట్లు పేర్కొన్నారు. ధన్వాడ, మండలంలోని అన్ని గ్రామాల యువకులు బైక్‌లతో ఉదయం 10.00 గంటల వరకు ధన్వాడ చేరుకొని ర్యాలీగా 11.00 గంటల వరకు సింగారం గేట్ కు చేరుకొని "రాజీవ్ గాంధీ జ్యోతి యాత్ర " కు స్వాగతం పలికి ర్యాలీగా జిలాల్‌పూర్ వరకు వెళ్లి యాత్రను విజయవంతం చేయాలని కోరారు.

నవ తెలంగాణ - క్రిష్ణా

రాజీవ్‌గాంధీ స్మారక జ్యోతి యాత్రను జయప్రదం చేయాలని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పల్లె సురేష్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ స్మారక జ్యోతి యాత్రను సోమవారం మండలంలోని సరిహద్దు ప్రాంతమైన ఛైరోడ్ నుంచి బైక్ ర్యాలీతో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ యాత్ర కర్ణాటక రాష్ట్ర రాయచూర్ నుంచి తెలంగాణ రాష్ట్రం లోకి ప్రవేశించి ఛైరోడ్ నుంచి ప్రారంభమైన రాజీవ్ గాంధీ స్మారక జ్యోతి యాత్ర మాగనూరు మీదుగా మక్తల్, నారాయణపేటకు చేరు కుంటుందని తెలిపారు.యాత్రను స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రారం భిస్తున్నట్లు పేర్కొ న్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజాప్రతినిధులు, నాయ కులు, కార్య కర్తలు, రైతులు యువకులు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

కరాటే పోటీలలో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ - నారాయణపేట

ఈ నెల 11వ తేదీన హైదరాబాద్ లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ ఓపెన్ ఇన్విటేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ పోటీలలో నేపాల్, భూటాన్, శ్రీలంక దేశాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలలో నారాయణపేట జిల్లా కేంద్రానికి చెందిన మాస్టర్ కేశవ్ షుటోకాన్ కరాటే అకాడమీ ఆల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ మాస్టర్ అశోక్ తో శిక్షణ పొందిన శివశంకర్, రిత్విక్ అద్వైత్, యం.అఖిల్.లు బంగారు పథకాలు సాధించినట్టు కరాటే మాస్టర్ అశోక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు నేపాల్ గ్రాండ్ మాస్టర్ సురేంద్ర శ్రేష్ట , భూటాన్ గ్రాండ్ మాస్టర్ రాకేష్ కుమార్ , కరాటే అకాడమీ ఫౌండర్ కేశవ్ గౌడ్, కింగ్ షోటోకన్ కరాటే అకాడమీ ఫౌండర్ జహంగీర్ భాషా ఖాద్రి, కోచ్ అశోక్, సత్య శంకర్, అమర్ సింగ్, కన్నన్ గౌడ్, మల్లేష్‌గౌడ్, శ్రీనివాసచారి పాల్గొని పతకాలు అందజేసి అభినందించారు.

5
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ-గద్వాల
సోమవారం | ఆగస్టు 12, 2024 | www.navatelangana.com

సమాజ చైతన్యానికి..
సాహిత్యం, కళలు దోహదపడతాయి

- ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఆశన్న



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

సమాజ చైతన్యానికి సాహిత్యం, కళలు ఎంతో దోహదపడుతాయని ప్రజానాట్యమండలి జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి ఆశన్న పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య స్కూల్లో ప్రజా నాట్య మండలి జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య, విజ్ఞానం, మూఢనమ్మకాలు, సామాజిక చైతన్యం తదితరా అంశాలపై జిల్లా ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత కవులు, కళాకారులపై ఉందని గుర్తు చేశారు. విద్య, విజ్ఞానం పట్ల ప్రతి విద్యార్థికి, తల్లి దండ్రులకు అవగాహన పెంచేందుకు ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఆనాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాలను కళారూపాల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా శౌర్య యాత్ర పేరుతో రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కళాజాతను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థికి సామాజిక చైతన్యం రావాలంటే విజ్ఞానం, వినోదం, వికాసం ఎంతో అవసరమని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు సాహిత్యం కళలపైన అవగాహన పెంచేందుకు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కళా రంగంలో సేవలు అందిస్తూ చనిపోయిన కళాకారులకు విపత్తులో ప్రాణాలు కోల్పోయిన ప్రజలకు జిల్లా కమిటీ తరపున నివాళులర్పించారు. ఈ సమావేశంలో ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షులు వీ నరసింహ, సహాయ కార్యదర్శి లక్ష్మీ, జిల్లా నాయకులు అభిషేక్, తిమ్మప్ప, సురేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి

- బీఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ గణపురం కృష్ణ



నవ తెలంగాణ - ఇటిక్యాల

క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని, మహనీయుల సిద్ధాంతాన్ని విస్తరింపచేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ఈసీ మెంబర్ , నాగర్ కర్నూల్ నియోజకవర్గ ఇన్‌చార్జీ గణపురం కృష్ణ అన్నారు. ఆదివారం ఉమ్మడి ఇటిక్యాల మండలం ఎర్రవల్లి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బీఎస్పీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో మొదటి సామాజిక కార్యకర్త మహాత్మ జ్యోతిరావు పూలే మొదలుకొని బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు కాన్షీరామ్ వరకు సిద్ధాంతాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు విస్తరింపజేయాలన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సాధించిన ఓటు హక్కు పై ఖచ్చితంగా ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం బహుజన్ సమాజ్ పార్టీకి మాత్రమే ఉందన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పిన రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా ప్రయాణించాలని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటాలన్నారు. సర్పంచు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ పదవులకు పార్టీ తరపున భారీగా నామినేషన్ దాఖలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటితే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో బహుజన రాజ్యం ఏర్పడుతుందన్నారు. జిల్లాస్థాయి నాయకులు, అసెంబ్లీ స్థాయి నాయకులు, మండల స్థాయి నాయకులతో పాటు కార్యకర్తలు కూడా క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసి స్థానిక సంస్థల ఎన్నికల సత్తా చాటడానికి కృషి చేయాలన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఆకే పోగు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు మణికుమార్, జిల్లా కార్య నిర్వహక కార్యదర్శి రేపల్లె రాజు, జిల్లా కార్యదర్శి వెంకటేష్ నాయక్, మండల స్థాయి నాయకులు మోహన్ రాజ్,ఆకేపోగు బిసన్న, గోపాల్, మధు, రామారావు, అదేవిధంగా కార్యకర్తలు శాంతిరాజు, ఆశన్న, నాగేష్, లక్ష్మన్న, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిబంధనలను గాలికి..

- పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి చాంద్‌పాషా



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రభుత్వ నిబంధనలను ప్రైవేట్ పాఠశాలలు తుంగలో తొక్కుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి చాంద్ పాషా అన్నారు. ఆదివారం గద్వాల పట్టణ కేంద్రంలోని పీడీఎస్‌యూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో యూనిఫామ్, షూ, బుక్స్ వంటివి అమ్మకాలు చేయవద్దు, హైదరాబాద్ డీ ఈ ఓ ఇచ్చిన సర్క్యులర్ ను జోగుళాంబ గద్వాల జిల్లాలో కూడా అమలు చేయాలని, ప్రైవేట్ స్కూల్స్ (STATE, CBSE, ICSE)లో యూనిఫామ్, షూస్, బెల్ట్, స్టేషనరీ, పుస్తకాలు వంటివి అమ్మడం నిషేధం అని సర్క్యులర్‌ను విద్యాశాఖ అధికారులు రిలీజ్ చేసిన గద్వాల జిల్లాలోను జారీ చేయాలని, అధిక ఫీజు దోపిడీని అరికట్టాలన్నారు. జిల్లాలోని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో విచ్చల విడిగా ఫీజులను వసూలు చేస్తూ పిల్లల తల్లిదండ్రుల నుండి పుస్తకాలు, టై, బెల్ట్, షూ పేర్లతో ముక్కుపిండి వసూలు చేస్తున్నారని అన్నారు. ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో పాఠ్య పుస్తకాలు అమ్మడం నేరమని, గద్వాల జిల్లాలో కూడా సర్క్యులర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనుమతులు లేని పాఠశాలలపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా నాయకులు తిరుమల్, ఆకేపోగు రాజు, మన్యం, మురళీ, కల్యాణ్, మహేష్, సురేందర్ , తిరుమల్ , మునాఫ్ ,రాజేష్, శివ ,చోటు తదితరులు పాల్గొన్నారు..

లక్ష బిల్వార్చన..
ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలో కురువ గేరి శివాలయంలో ఆదివారం సాయంత్రం 6:30 గంటలకు శివాలయంలో వీరశైవ లింగాయత్ లింగ బలిజ సమాజం ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేదిన నిర్వహిస్తున్న లక్ష బిల్వార్చన ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వీర శైవ సమాజం అధ్యక్షులు జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి శివకుమార్, అడ్వకేట్ అయ్యప్ప మరికల్ మండల అధ్యక్షులు ఎల్లిప్పయ్య, రామలింగం, శంకరప్ప, జంగం వీరన్న, ఎస్కే చంద్రశేఖర్, ఎల్ భద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

జూరాలకు తగ్గిన వరద

- 6 గేట్లు ఎత్తివేత
- కొనసగుతున్న విద్యుత్ ఉత్పత్తి



నవతెలంగాణ - ధరూరు

జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూర్ మండలంలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు వద్ద ఆదివారం అధికారులు ఇచ్చిన సమాచారం మేరకు.. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులు ప్రాంతం నుంచి నారాయణపూర్ డ్యాం నుంచి 85వేల క్యూసెక్కుల నీరు జూరాలకు వచ్చి చేరుతోంది. జూరాలలో 6 గేట్లు ఎట్టి 60వేల 540 క్యూసెక్కులు నీరు శ్రీశైలం జలాశయంలోనికి వదులుతున్నారు. ఈ సందర్భంగా జూరాల ప్రాజెక్టులో నీటి మట్టం 318.518 నీటిమట్టం ఉండగా జూరాల జూరాల జెన్కో జల విద్యుత్ కేంద్రం ద్వారా 5 యూనిట్లో 35 వేల 396 జల విద్యుత్ కేంద్రం ద్వారా దిగువకు వదులుతున్నారు. నెట్టెంపాడుకు 750 కోయిల సాగర్ 630 లెఫ్ట్ కెనాల్‌కు 820, రైట్ కెనాల్‌కు 717, ఫైనల్ కాలువకు 700 క్యూసెక్కుల నీరు వదులుతున్నారు . జూరాల ప్రాజెక్టు నుంచి మొత్తం దిగువకు 82 వేల 339 క్యూసెక్కుల నీటిని శ్రీశైలలోనికి వదులుతున్నట్లు పీజేపీ అధికారులు తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రల్లో ..
ఆటపాటలతో విద్యాబోధన

- కేంద్రాల బలోపేతానికి..

అమ్మ మాట..అంగన్వాడీ బాట

- పెరిగిన చిన్నారుల సంఖ్య







నవ తెలంగాణ - ఊట్కూర్

ప్రవేశల పెంపు లక్ష్యంగా అంగన్వాడీ కేంద్రాలు అమ్మ మాట అంగన్వాడి బాట అనే ప్రత్యేక కార్యక్రమం గత నెల 15 తేదీ నుండి 20 తేది వరకు కొనసాగింది. అంగన్వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేసి చిన్నారుల ప్రవేశాలను పెంచేందుకు ఈ కార్యక్రమం కొనసాగింది. 15 16 తేదీల్లో అంగన్వాడీ టీచర్ బాలికలు సహాయక సంఘాల ప్రతిని ధులు పాఠశాల ఉపాధ్యాయులు ఎన్జీవోలు, యువకులు, తల్లిదండ్రుల సహాయంతో గ్రామాలలో ర్యాలీ నిర్వహించి చిన్నారులను అంగన్వాడీల్లో చేర్పించాలని అంగన్వాడీ టీచర్లు సూచించారు. 18న గ్రామాలలో ఇంటింటికీ తిరిగి రెండున్నర ఏళ్ల వయస్సు చిన్నారులను గుర్తించారు . చిన్నారుల తల్లిదండ్రులకు అంగన్వాడీ సెంటర్లు జరిగే బోధనలపై వివరించారు 19న అంగన్వాడి కేంద్రాలు స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మొక్కలు నాటడం కిచెన్ గార్డెన్ ఏర్పాటు చిన్నారులకు మరు గుదొడ్ల సదుపాయం కల్పించడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. 20న ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ డెవలప్మెంట్ డే ఆ రోజు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు చిన్నారుల తల్లిదండ్రులు బంధువులు తాత నానమ్మ అమ్మమ్మలను అంగన్వాడీ కేంద్రాలకు ముఖ్య అతిథిగా ఆహ్వానించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఆటవస్తులను ప్రదర్శించారు. ఐదు సంవత్సరాలు పూర్తయిన పిల్లలకు అంగన్వాడీ సెంటర్ల నుంచి స్కూల్లో దాదాపు 394 మంది చిన్నారులకు చేర్పించారు. అలాగే అంగన్వాడీ సెంటర్లో దాదాపు 388 మంది చిన్నారులను చేర్పించుకున్నారు. అంగన్వాడీ సెం టర్లలో అక్షరాలు, అంకెలు, పాటలతో కూడిన విద్యను బోది ,స్తున్నారు. మండలంలో 69 అంగన్వాడీ సెంటర్లు ఉన్నాయి. గర్భి ణులు, బాలింతలు దాదాపు 890 మంది ఉన్నారు. 7 నెలల నుంచి మూడు సంవత్సరాల పిల్లల సంఖ్య 1493 నుంచి 6ఏళ్ల పిల్లల సంఖ్య 1376 ఉన్నట్లు సమాచారం.

కేంద్రాల్లో పెరిగిన చిన్నారుల సంఖ్య..

అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం ద్వారా జరిగిన కార్యక్రమంలో భాగంగా చిన్నారుల సంఖ్య పెరిగిందని అంగన్వాడీ టీచర్లు పేర్కొంటున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించినట్లు పేర్కొంటున్నారు.

ఓ మంచి కార్యక్రమం...

అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం చాలా మంచిగా ఉంది. పిల్లల సంఖ్య కూడా పెరిగింది. మండలంలోని ఎర్గట్ పల్లి గ్రామంలోని అంగన్వాడీ సెంటర్ టీచర్ సావిత్రిబాయి అన్నారు. ప్రవేట్ ప్రైమరీ పాఠశాలలో సౌకర్యాలు కన్నా. అంగన్వాడీ సెంటర్ లో సౌకర్యాలు ఎక్కువ ఉన్న విషయాన్ని పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి అంగన్వాడీ సెంటర్‌లో పిల్లలను చేర్పించుకోవడం జరిగింది. అంగన్వాడీ సెంటర్‌లో భోజనం, పుస్తకాలు, యూనిఫామ్ అందిస్తున్నాం.



- సావిత్రిబాయి, అంగన్వాడీ టీచర్.

అక్షరాలు.. అంకెలు..పాటలతో విద్య బోధన

అక్షరాలు..అంకెలు, ఆటపాటలతో కూడిన విద్య బోధన అందిస్తున్నాం. బడికి రాకుండా మిగిలి పోయిన చిన్నారులను గుర్తించి వారిని అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాం. అమ్మ బాట.. అంగన్వాడి కేంద్రాల ప్రాముఖ్యతపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాం. అంగన్వాడీ కేంద్రాలలో పజిల్స్ ", భాష , నాటకీకరణ, సృజనాత్మత కార్నర్ ఇలా నాలుగు వల్ కార్నర్స్ ఏర్పాటు చేశాం. కథల పుస్తకాలు. పూర్వ గణితం పూర్వ లిఖిత పూర్వ పట్టణ తదితర వాటితో విద్య బోధనలు.



- గీత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్.

ఉద్యోగస్తుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ - బిజినేపల్లి

మండలంలోని నందివర్ధమానపురం గ్రామంలో చిన్ననాటి పాఠశాలలో తమకు బోధించి విద్యాబుద్ధులు నేర్పిన గురువుల సమక్షంలో ఈ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు సూరంపల్లి సుధాకర్ (అసిస్టెంట్ ప్రొఫెసర్) మాట్లాడుతూ తమ చిన్ననాటి తీపి గుర్తులను నెమరు వేసుకుంటూ తమ గురువులు నేర్పిన విద్య, వైజ్ఞానాన్ని ఈ ఆత్మీయ సమ్మేళనంలో గుర్తు చేసుకున్నారు. అదేవిధంగా ఎక్కడెక్కడో ఉద్యోగాల పేరుతో కన్న ఊరును విద్య నేర్పిన బడిని వదిలిపెట్టి ప్రభుత్వ ఉద్యోగస్తులుగా స్థిరపడిన మిత్రులు అందరూ కలిసి తమ తమ కష్టసుఖాలను తెలుసుకొని గురువుల సమక్షంలో ఆత్మీయ ఆలింగనం జరుపుకోవడం చాలా సంతోషకరమని వచ్చిన మిత్రులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. నందివర్ధమానాపురం గ్రామం కాకతీయుల రాజ్యానికి రాజధానిగా ఉన్న ఊరు అదేవిధంగా గోన గన్నారెడ్డి ధైర్య సాహస పరాక్రమాలను చవిచూసిన గడ్డ ఈ నందివర్ధ మానపురం గ్రామం ఈ గడ్డపై విద్యనభ్యసించి విద్య ద్వారానే మనిషి వికాసం జరుగు తుందని సమాజానికి దేశానికి విజ్ఞాన వంతులు అవసరమని నేర్పిన బడి ఈ నందివర్ధ మానపురం బడి రాబోవు రోజుల్లో మారుతున్న సాంకేతిక టెక్నాలజీ విధానాల్లో మనిషి జీవన మను గడకు విఘాతం కలిగించే వ్యవస్థలో ఒక మనిషి మరొక మనిషికి సహకారం అందించే విధంగా తన చిన్ననాటి పాఠశాలను గురువులను మిత్రులను స్నేహితులను మరిచిపోకుండా గుర్తు పెట్టుకుని తమ పాఠశాలకు ఏదో ఒక రూపంలో సహకారాన్ని అందిస్తూ మానవ సమాజంలో మానవత్వ విలువలతో గుణాత్మకంగా ముందుకు సాగే విధంగా దేశానికి దేశ రక్షణకు రక్షణగా ఉండే విధంగా సమాజంలో జీవించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేముల సురేష్ , నిరంజన్ , చంద్రయ్య , మిత్రుల, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

ఆపదలో ఉన్నవారికి ..
సీఎం సహాయనిధి అండ

- కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దండు నరసింహ



నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి

ఆపదలో ఉన్నవారికి మెరుగైన చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత అండగా ఉంటుందని మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దండు నరసింహ అన్నారు. పెద్దకొత్తపల్లి ఆమ్లెట్ గ్రామమైన బాచారం గ్రామానికి చెందిన తాళ్ల బాలయ్య, గడ్డి కోపుల చిన్నమ్మ అనారోగ్యంతో బాధపడుతున విషయాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు కు తెలపగా ఆయన వెంటనే స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేయించారు. అట్టి చెక్కులను తాళ్ల బాలయ్య కు రూ.18000 రూపాయల చెక్కును, అదేవిధంగా గడ్డికోకుల చిన్నమ్మకు రూ.13 వేల చెక్కులను ఆదివారం మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, మండల అధ్యక్షుడు తగిలి కృష్ణయ్య, మాజీ ఎంపీటీసీ శశికళ, శివ శంకరులు బాధితులకు అందజేశారు. ఆపద సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేయించిన మంత్రి జూపల్లి కృష్ణారావుకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు కు టుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మ సన్న, వార్డు సభ్యులు ఎల్లయ్య ,కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు అవ్వగారి లక్ష్మయ్య, బెటరీ నాగరాజు, కొమ్మిరి రమేష్, తాళ్ల బాలస్వామి, గడ్డికోపుల చిన్న నరసింహ, నిమ్మల,శ్రీనివాసులు ,గడ్డిగోపుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత..

మండలంలోని మారేడుమాన్ దీన్నే గ్రామానికిచెందిన బోల్గం నాగమణి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం మాజీ జెడ్పిటిసి మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్ మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకు వెళ్ళగాఆయన వెంటనే స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.28,500 చెక్కును మెరుగైన చికిత్స నిమిత్తం మంజూరు చేయించారు. అట్టి చెక్కును ఆదివారం మాజీ జెడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్ కుటుంబ సభ్యుడైన బొల్గం రాజుకు అందజేశారు. ఆపద సమయంలో తమకు సహాయం చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావుకు, జెడ్పీటీసీ మేకల గౌరమ్మ యాదవ్ కు , కాంగ్రెస్ పార్టీ నాయకులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ శ్రీధర్ రావు, జెట్టి రాములు, మాజీ వార్డు నెంబర్ చటమోని రేణుక రాముడు, బొలుగం శివ, కేతావత్ మైబు నాయక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



పలు వివాహా, శుభకార్యాల్లో ఎమ్మెల్యే

ధరూర్ : గద్వాల నియోజకవర్గం వివిధ గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకల్లో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు. అనంతరం ధరూర్ మండల పరిధిలోని నెట్టెం పాడు గ్రామంలో పార్టీ కార్యకర్తలు నూతన గృహ ప్రవేశానికి హాజరయ్యారు.అలాగే కేటీదొడ్డి మండలం ఇర్కుచేడు గ్రామానికి చెందిన జంగలప్ప కుమారుడు బీ. ఆనంద్, సంగీ తల వివాహ వేడుకల్లో గట్టు మండలం మాజీ జెడ్పీటీసీ బాసు శ్యామల, హనుమంతు నాయుడు హా జరై, నూతన వధూవరులను అక్షింతలు, వేసి ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు.





అలాగే తెలుగోన్‌పల్లి గ్రామంలో ఆంజనేయస్వామి దేవస్థానం ఆవరణలో లక్ష్మీకాంత్ రెడ్డి, శిల్ప వివాహ వేడుకల్లో కాంగ్రెస్ కేకేసీ ధరూర్ మండలం అధ్యక్షుడు రాముడు హాజరై నూతన వధూవరులనుఆశీర్వదించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జీ.వేణుగోపాల్, వెంకట రామిరెడ్డి, చంద్రశేఖర్, ఉరుకుంద, హను మంతు, ప్రదీప్, నాయకులు, కార్యకర్తలు, జగదీష్, జంగాలప్ప, జనార్ధన్,గార్లపాడు పరుశరాముడు, అన్సర్, కామేష్, ధర్మారెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ సీసల్ వెంకటరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు , మాజీ జెడ్పీటీసీ పద్మావెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.